


సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎలా మేలు జరిగిందో... సంస్కరణలతో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని -సూపర్ జీఎస్టీగా మార్చింది. 2047 నాటికల్లా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యాల సాధనకు జీఎస్టీ సంస్కరణలు, సూపర్ సిక్స్ , పీ4 కార్యక్రమాలు శక్తివంతంగా పని చేస్తాయి.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ

మంగళవారం 14.10.2025

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 | సంచిక - 178 | www.journalistfile.com | పేజీలు 8 | వెల : రూ.5.00



గత ఏడాది అక్టోబర్ 31న అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో గూగుల్ ప్రతినిధులతో భేటీ అయిన మంత్రి నారా లోకేష్

## గూగుల్ ఎఐ హబ్‌కు...

# నేడే చారిత్రాత్మక అవగాహన ఒప్పందం

- చంద్రబాబు బ్రాండింగ్, లోకేష్ నిరంతర కృషితో అతిపెద్ద పెట్టుబడి
- గూగుల్ రాకతో ఎఐ సిటీగా రూపాంతరం చెందనున్న విశాఖపట్నం
- మంత్రి లోకేష్ అమెరికా పర్యటనలోనే సంస్థ ప్రతినిధులతో తొలిచర్చలు
- ఆదాయంతోపాటు యువతకు 1.88లక్షల ఉద్యోగావకాశాలు

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బ్రాండ్ ఇమేజ్, రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిరంతర కృషితో ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారబోతున్నాయి. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును మలుపుతిప్పే అతిపెద్ద ప్రాజెక్టుకు నేడు న్యూఢిల్లీలో అవగాహన ఒప్పందం కుదరనుంది. ఇది ఎపి చరిత్రలో మైలురాయిగా నిలవబోతోంది. భారత ఎఐ శక్తిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నంలో దేశంలోనే తొలి కృత్రిమ మేధస్సు కేంద్రాన్ని "గూగుల్ ఏఐ హబ్" పేరుతో శ్రీకారం చుట్టనుంది. విశాఖలో పది బిలియన్ అమెరికన్ డాలర్ల (సుమారు రూ. 87,250)తో గూగుల్ 1 గిగావాట్ హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటుకు సంబంధించిన ఎంఓయు పై న్యూఢిల్లీలో సంతకాలు చేయనున్నారు. ఇది భారతదేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్ డిఐ)గా రికార్డు సృష్టించబోతోంది. న్యూఢిల్లీలోని మాన్ సింగ్ హోటల్ లో మంగళవారం ఉదయం 10గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్వనీ వైష్ణవ్, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎపి ప్రభుత్వ ప్రతినిధులు, గూగుల్ ఉన్నతస్థాయి బృందం ఎంఓయుపై సంతకాలు చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ ను ఎఐ ఆధారిత ఆవిష్కరణలు, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ లో దేశంలోనే అగ్రగామిగా నిలపడమే ఒప్పందం ప్రధాన లక్ష్యం.

మిగతా 2లో...

## పర్యాటక రాష్ట్రంగా ఏపీ



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** దేశంలో పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ 2025–26 ప్రకటనల అమలుపై రాష్ట్ర విజన్‌ను సమర్పించేందుకు అక్టోబర్ 14, 15 తేదీల్లో రాజస్థాన్ లోని ఉదయ్‌పూర్‌లో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన జరుగనున్న జాతీయ మిషన్ లో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్, ఎండీ ఆమ్రపాలి కాట పాల్గొననున్నారు. దేశంలో ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల 50 పర్యాటక గమ్యస్థానాల అభివృద్ధి, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాల కల్పన కోసం ఉద్దేశించిన జాతీయ మిషన్ పై చర్చించేందుకు ఏపీ ప్రభుత్వం తరపున ప్రతినిధిగా మంత్రి కందుల దుర్గేష్ బృందం హాజరుకానుంది. ఈ సందర్భంగా జాతీయ మిషన్ క్రింద ఆంధ్రప్రదేశ్ తరపున పర్యాటక ప్రతిపాదనలను మంత్రి దుర్గేష్ వివరించనున్నారు. ఈ చారిత్రాత్మక సమావేశంలో జాతీయ మిషన్ లక్ష్యాల సాధనకు చేయనున్న కృషి, ప్రైవేట్ పెట్టుబడులు, స్థానిక ఆర్థిక వృద్ధికి అందించే ప్రోత్సాహం, యువతకు ఉపాధి కల్పన, రాష్ట్ర పర్యాటక శాఖలో అవలంభిస్తున్న విధానాలు, పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లకు అందిస్తున్న ప్రోత్సాహకాలు తదితర అంశాలపై కూటమి ప్రభుత్వం తీసుకోనున్న చర్యలను వెల్లడించనున్నారు. అంతేకాదు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడం,

మిగతా 2లో...

# దేశప్రగతిలో ఏపీ కీలకపాత్ర



**దిల్లీ(జర్నలిస్ట్ ఫైల్) :** దేశ ప్రగతిలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించేందుకు సన్నద్ధమవుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దేశ ఆర్థిక, సాంకేతిక అభివృద్ధిలో ఏపీ అగ్రగామిగా నిలవాలని, దానికోసం అంతర్జాతీయ పెట్టుబడులు ఆకర్షించడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ క్రమంలో సీఎం నరేంద్ర మోదీని కలుసుకుని విశాఖపట్నంలో జరగనున్న సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు ముఖ్య అతిథిగా ఆహ్వానించారు.

మోదీతో ముఖ్యమంత్రి భేటీ: ప్రధాని నరేంద్ర మోదీతో ముఖ్యమంత్రి చంద్రబాబు సుమారు 45 నిమిషాల పాటు భేటీ అయ్యారు. ఈ భేటీలో కేంద్ర–రాష్ట్ర సంబంధాలు, ఏపీ ప్రగతి కార్యక్రమాలు, పెట్టుబడుల సమ్మిట్ సన్నాహాలు వంటి అంశాలపై సమగ్ర చర్చ జరిగింది. చంద్రబాబు ప్రధాని మోదీకి రెండు కీలక కార్యక్రమాలకు ఆహ్వానాలు అందజేశారు. వచ్చే 16న కర్నూలులో జరగనున్న "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" కార్యక్రమానికి, అలాగే నవంబర్ 14,15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న సీఐఐ పార్ట్న?ర్షిప్ సదస్సుకు హాజరు కావాలని ప్రధానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ప్రజాసేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు.

జీఎస్టీ సంస్కరణలపై కృతజ్ఞతలు: ఈ సమావేశంలో సీఎం చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్‌శేఖర్, అలాగే టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. భేటీ అనంతరం చంద్రబాబు ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించారు. "జీఎస్టీ వ్యవస్థను మరింత సులభతరం చేసినందుకు, వ్యాపార వాతావరణానికి అనుకూలంగా తీర్చిదిద్దినందుకు ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలిపాను. ఏపీ ఆర్థిక పారదర్శకతకు కట్టుబడి పనిచేస్తోంది" అని సీఎం పేర్కొన్నారు.

ఎంపీలతో సీఎం సమావేశం: ప్రధానితో భేటీ అనంతరం, సీఎం చంద్రబాబు పార్టీ ఎంపీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రాజకీయ పరిణామాలు, నకిలీ మద్యం కేసు, వైఎస్సార్సీపీ నేతల నేర కార్యకలాపాలు,

మిగతా 2లో...

## రైతుకు మద్దతు ధర కల్పనే లక్ష్యం




**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో భారత ప్రభుత్వం ద్వారా 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతించిందని భారత ఆహార సంస్థ రాష్ట్రస్థాయి సంప్రదింపుల కమిటీ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు, లావు శ్రీ కృష్ణ దేవరాయలు తెలిపారు. నగరంలోని పటమట యనమలకుదురు రోడ్డులోని భారత ఆహార సంస్థ ప్రాంతీయ కార్యాలయంలో సోమవారం భారత ఆహార సంస్థ రాష్ట్ర స్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని చైర్మన్, పార్లమెంట్ సభ్యులు, లావు శ్రీ కృష్ణదేవరాయలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ లావు శ్రీ కృష్ణ దేవరాయలు పాత్రికేయులతో మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర రైతుకు అందించాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. గత ఏడాది ఖరీఫ్ లో 15.92 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని భారత ఆహార సంస్థ ద్వారా కొనుగోలు చేసామన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ లో 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతించిందని తెలిపారు.

మిగతా 2లో...



## క్రీడలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** అఖిల భారత పోలీస్ పవర్ లిఫ్టింగ్ క్లస్టర్ పోటీలను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సోమవారం ఏపీఎస్పీ 6వ బెటాలియన్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ..ఐదు రోజుల పాటు రెండు ప్రాంతాల్లో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. పోలీసుల క్రీడా స్ఫూర్తిని నింపేందుకు గత ఏడాది ఈ పోటీలు ప్రారంభించామని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత మొదటి సారిగా పోటీలు జరగటం శుభ పరిణామమన్నారు. పవర్ లిఫ్టింగ్‌తో పాటు, యోగా పోటీలను నిర్వహించటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. యోగాలో రాష్ట్రం గిన్నిస్ బుక్ సాధించిన సంగతి తెలిసిందే అని అన్నారు. రాజధానిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. క్రీడలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందన్నారు. అన్ని రాష్ట్రాల నుంచి 1011 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొననున్నారని మంత్రి అనిత పేర్కొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో ప్రజల్లో ఆనందం



**నంద్యాల (జర్నలిస్ట్ ఫైల్) :** కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం జీ ఎస్ టీ తగ్గించడంతో అన్నివర్గాల ప్రజల్లో ఆనందం నెలకొని ఉందని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నంద్యాల జిల్లా శ్రీశైలం క్షేత్ర సందర్శన, కర్నూలు జిల్లా నన్నూరు వద్ద భారీ బహిరంగ సభ ప్రధాని నరేంద్రమోదీ పర్యటన నేపథ్యంలో బహిరంగ సభకు జన సమీకరణ పై సన్నాహక సమావేశం సోమవారం జరిగింది. రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అధ్యక్షతన,

మిగతా 2లో...

## కూటమి ప్రభుత్వంతోనే బీసీ వర్గాల అభివృద్ధి



**కొవ్వూరు/తూర్పు గోదావరి (జర్నలిస్ట్ ఫైల్) :** తూర్పు గోదావరి జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర బీసీ సంక్షేమ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి శ్రీమతి ఎస్. సవిత ఆదివారం కొవ్వూరు నియోజకవర్గంలో శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు తో కలిసి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు.


పర్యటన నేపథ్యంలోచాగల్లు మరియు తాళ్లపూడి మండలాలకు చెందిన పది మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 4,50,500 విలువైన చెక్కులను మంత్రి చేతుల మీదుగా కొవ్వూరు లో అందజేశారు. అనంతరం మంత్రి సవిత వాడపల్లి గ్రామంలోని బీసీ బాలుర వసతి గృహం మరియు మహాత్మా జ్యోతిరావు పూలే (ఎమ్.జె.పి.) గురుకుల పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ "ప్రజల సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ప్రభుత్వం వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. విద్య, ఉపాధి, ఆరోగ్యం వంటి రంగాల్లో సమాన అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని ఎమ్.జె.పి. గురుకుల పాఠశాలలు స్థాపన జరుగుతోందని పేర్కొన్నారు.

వాడపల్లి మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, భోజన నాణ్యతను పరిశీలించారు.

మిగతా 2లో...

## ఆధార్ కేంద్రాల్లో కీలక మార్పులకు నిర్ణయం..!




### అన్ని సేవలను ఒకే చోటికి తెచ్చేలా ప్రణాళిక

### బయోమెట్రిక్ అథెంటిఫికేషన్ లో కీలక మార్పులు

### మరింత వేగంగా ఫింగర్ ప్రింట్స్, ఐరిష్ స్కాన్

### వ్యక్తిగత వివరాలకు మరింత గోప్యత

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** ఆధార్ సేవలు మరింత సులభతరం కానున్నాయి. ఇప్పటికే ఆధార్ నిర్వహణలో పలు మార్పులు వచ్చాయి. తాజాగా మిర్ని మార్పుల దిశగా యూఐడీఏఐ కసరత్తు చేస్తోంది. ఆన్ లైన్ లోనే ఇక ఆధార్ లో కావాల్సిన మార్పులు చేసుకునే విధంగా వెసులుబాటు కల్పించారు. ఇక నుంచి ఆధారం కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా బయోమెట్రిక్ అథెంటికేషన్‌లో కూడా కీలక మార్పులు తీసుకువచ్చారు.

మిగతా 2లో...

## రాజధాని అభివృద్ధి యాత్ర ఆరంభం



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** రాజధాని అభివృద్ధి యాత్ర ఆరంభమైందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జీ౦7 విధానంలో నిర్మించిన సీఆర్డీఏ భవనాన్ని సోమవారం ఉదయం 9.55 గంటలకు సీఎం చంద్రబాబు రాజధానికి భూములు ఇచ్చిన రైతులతో కలిసి ప్రారంభించారు. సీఆర్డీయే, ఏడీసీఎల్‌తో పాటు మున్సిపల్ శాఖకు సంబంధించిన అన్ని విభాగాలు ఒకే చోట నుంచి కార్యకలాపాలు నిర్వహించేలా ప్రభుత్వం భవన నిర్మాణాలు చేపట్టింది. ఈ కార్యాలయంలో ప్రారంభం అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. రాజధాని ఎక్కడ పెట్టాలనే అంశాన్ని కూడా చెప్పకుండా విభజన చేశారు. రాజధాని కోసం జాగా కూడా లేని పరిస్థితుల్లో రాష్ట్ర విభజన చేశారు. రాజధాని విషయంలో నాటి యూపీఏ ప్రభుత్వం లేనిపోని పంచాయితీ పెట్టింది. రాష్ట్రం మధ్యలో రాజధాని పెడితే అందరికీ బాగుంటుందని అమరావతిలో ఏర్పాటు చేశాం. రాజధాని నిర్మాణానికి భూమి కావాలి... ప్రణాళికలకు అనుగుణంగా

మిగతా 2లో...

## రైతుకు మద్దతు ధర కల్పనే లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి)

ఎఫ్ సీఐ నుంచి పంజాబ్ రాష్ట్రం తర్వాత 14 లక్షల టన్నుల బియ్యాన్ని 10 % బ్రోకెన్ తో సేకరించడానికి అనుమతి ఉన్న రెండవ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు.

గత అనుభవాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని ధాన్యం కొనుగోలు పెంచాలని కోరటం జరిగిందని, దానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం లక్ష్యాన్ని పెంచిందన్నారు. గత రబీ సీజ్ లో 9.93 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది రబీలో కొనుగోలు లక్ష్యాన్ని పెంచే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసాయని దాంతో పంట గిగుబడి మరింత పెరిగే అవకాశం ఉందని, దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో శ్రీకాకుళం, విజయనగరం, పల్నాడు జిల్లాల్లో గిడ్డంగుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం స్థలం మంజూరు చేస్తే కొత్త వాటిని భారత ఆహార సంస్థ నిర్మించేందుకు తమ సంసిద్దతను తెలియజేసిందన్నారు. భారత ఆహార సంస్థ గిడ్డంగుల్లో సోలార్ విద్యుత్ కు 45 మెగా వాట్స్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ప్లానెల్స్ పెట్టుకోగల అవకాశం కలిగి ఉందని వివరించారు.

పోషకాలతో కూడిన ఫోర్టిఫైడ్ రైస్ పంపిణీ: భారత ఆహార సంస్థ ద్వారా ప్రతి నెలా 1.54 లక్షల మెట్రిక్ టన్నుల ఫోర్టిఫైడ్ రైస్ పంపిణీ అవుతుందన్నారు. ఫోర్టిఫైడ్ రైస్ ను రాష్ట్రంలో 24.47 లక్షల మంది పిల్లలకు మధ్యాహ్నా భోజన పథకం క్రింద, మహిళాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని 55,746 అంగన్వాడీ కేంద్రాలకు ద్వారా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

తొలుత నిర్వహించిన సమీక్షా సమావేశంలో భారత ఆహార సంస్థ కొనుగోలు, నిల్వ, పంపిణీ కార్యకలాపాలపై కమిటీ సభ్యులు, అధికారులతో చైర్మన్ చర్చించారు. రైతులకు ప్రభుత్వం కల్పించిన కనీస మద్దతు ధర (%మీ్రా%) ప్రయోజనం కల్పించేలా, ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రయోజనం చేకూర్చే విధంగాను సమీక్షించారు.

కమిటీ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, భారత ఆహార సంస్థ ఏపీ రీజనల్ జనరల్ మేనేజర్ విజయ కుమార్ యాదవ్, సివిల్ సప్లైస్ అధికారులు, భారత ఆహార సంస్థ అధికారులు, భారత ఆహార సంస్థ రాష్ట్ర స్థాయి సంప్రదింపుల కమిటీ సభ్యులు, తదితరలు పాల్గొన్నారు.

## పర్యాటక రాష్ట్రంగా ఏపీ

(మొదటి పేజీ తరువాయి)

పర్యాటకులకు అద్భుత అనుభవాలను కల్పించే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం పని చేస్తున్న తీరుపై ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. 2030 నాటికి ఆసియాలోనే అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక గమ్యస్థానాలలో ఏపీని ఒకటిగా నిలిపేందుకు తీసుకోనున్న చర్యలను సమావేశంలో వివరించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో ఎంపిక చేసిన ప్రధాన పర్యాటక గమ్యస్థానాలను రాష్ట్రాల భాగస్వామ్యంతో 'ఛాలెంజ్ మోడ్' లో కేంద్రం అభివృద్ధి చేయనుంది. పర్యాటక సౌకర్యాలు, పరిశుభ్రత, మార్కెటింగ్ ప్రయత్నాలతో సహా సమర్థవంతమైన గమ్యస్థాన నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలు అందించనుంది. ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల మౌలిక సదుపాయాల నిర్మాణానికి అవసరమైన భూమిని రాష్ట్రాలు అందించాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ సహకారం, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ఇప్పటికే దాదాపు రూ.12,000 కోట్ల పర్యాటక పెట్టుబడులు ఆకర్షించామని, రెండు రోజుల ఉదయ్ పూర్ సమావేశం అనంతరం కేంద్రం ఆమోదంతో మరో రెండు, మూడు పర్యాటక ప్రాజెక్టులు ఏపీకి వచ్చే అవకాశం ఉందని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తో పాటు అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులు, అధికారులు పాల్గొననున్నారు.

## ఆధార్ కేంద్రాల్లో కీలక మార్పులకు నిర్ణయం..!





(మొదటి పేజీ తరువాయి)

ఆధార్ లో కావాల్సిన మార్పులు చేసుకునే విధానంలో కీలక మార్పులు వచ్చాయి. మొబైల్ నంబర్, ఈ మెయిల్ అడ్రస్, చిరునామాను సులభంగా ఆన్ లైన్ లోనే మార్పులు చేసుకునే విధంగా అప్డేట్ జరిగింది. బయోమెట్రిక్ అథెంటికేషన్‌లో కూడా కీలక మార్పులు తీసుకువచ్చారు. ఇప్పటి వరకు ఉన్న ఫింగర్ ప్రింట్, కంటి ఐరిస్ స్కాన్‌ను ఇప్పుడు మరింత ప్రతిభావంతంగా పనిచేసేలా మార్పులు చేశారు. ఫలితంగా బ్యాకింగ్, ఇన్సూరెన్స్ తో పాటు కావాల్సిన విధంగా సేవలు ఉపయోగించే సమయంలో సులభంగా, వేగంగా పనులు పూర్తిచేసుకొనే వెసులుబాటు కలుగుతుంది. ఆధార్ కార్డు దారుల గోప్యత దృష్టిలో పెట్టుకుని కొన్ని నిర్ణయాలు తీసుకుంది.

గోప్యతను కాపాడే క్రమంలో భాగంగా కార్డులోని 12 అంకెల పూర్తి ఆధార్ నంబర్ కాకుండా చివరి నాలుగు నంబర్ లు మాత్రమే కనిపిస్తాయి. దీని వల్ల యూజర్ల ప్రైవసీ భద్రంగా ఉంటుంది. అదే విధంగా బ్యాకింగ్‌రంగంలో ముఖ్యమైన ఈ కేవైసీ ప్రక్రియను మరింత సులభంగా మార్చారు. ఫలితంగా కొత్త బ్యాంక్ ఖాతా, మొబైల్ కనెక్షన్, లేదా ఏదైనా ఆన్‌లైన్‌సేవలను సులభంగా పొందే అవకాశం కలుగుతుంది. పాన్, బ్యాంక్ ఖాతాలకు ఆధార్‌కార్డును లింక్‌చేసినప్పటి నుంచి ట్యాక్స్, ఆర్థిక సేవలకు సంబంధించిన మోసాలు నియంత్రణలోకి వచ్చాయి. ఇక నుంచి బయోమెట్రిక్‌వెరిఫికేషన్‌లో భాగంగా ఫేస్‌అథెంటికేషన్ ఫీచర్ ను తీసుకురానుంది

ఇకపై ఆధార్ వెరిఫికేషన్‌ను ఆఫ్ లైన్ లోనూ చేసుకునేలా యూఐడీఏఐ కొత్త ఫీచర్‌ను అందు బాటులోకి తీసుకొస్తోంది. దీని వల్ల ఇంటర్ నెట్ సదుపాయం లేకుండానే ఆధార్‌వెరిఫికేషన్‌సులభంగా చేసుకోవచ్చు. ముఖ్యంగా డిజిటల్‌ఆధార్ వాలెట్ లా ఉపయోగపడేలా కొత్తగా ఒక యాప్‌ను తీసుకురానుంది యూఐడీఏఐ. ఫలితంగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ వెరిఫికేషన్‌సులభంగా కావడంతో పాటు యూజర్‌వివరాలు భద్రంగా ఉంటాయి. వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచేలా కొత్త ఎన్ క్రిప్షన్, మల్టీ ఫ్యాక్టర్‌అథెంటికేషన్‌ను యూఐడీఏఐ ప్రవేశపెట్టనుంది. వీటిని త్వరలోనే అందుబాటులోకి తీసుకొచ్చేలా కసరత్తు వేగవంతం చేసింది.

# గూగుల్ ఎఐ హబ్ కు... నేడే చారిత్రాత్మక అవగాహన ఒప్పందం




(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన సందర్భంగా గత ఏడాది అక్టోబర్ 31వతేదీన శాన్ ఫ్రాన్సిస్కోలో గూగుల్ క్లౌడ్ సిఇఓ థామస్ కురియన్ తో జరిపిన చర్చల్లో ఈ ప్రాజెక్టును ప్రతిపాదించారు. ఆ సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఎఐ ఎకో సిస్టమ్ ఏర్పాటు చేయడంపై చర్చించారు. ఆ తరువాత గూగుల్ ప్రతినిధులతో పలుదఫాలుగా జరిగిన చర్చలు కార్యరూపం దాల్చాయి. గూగుల్ ఏఐ హబ్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గూగుల్ సంస్థ పూర్తి AI సాంకేతిక వేదికను ఆతిథ్యం ఇవ్వగల అవకాశం లభిస్తుంది. దీని ద్వారా భారతదేశంలో కృత్రిమ మేధస్సు ఆధారిత అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ కీలక నాయకత్వం వహించబోతోంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా గూగుల్ సంస్థ రాబోయే అయిదేళ్లలో (2026-2030 మధ్య) సుమారు 10 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. ఇది ఆసియాలోనే గూగుల్ చేపట్టే అతి పెద్ద ప్రాజెక్టులలో ఒకటిగా నిలుస్తుంది. ఈ పెట్టుబడి ద్వారా వేల సంఖ్యలో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రాష్ట్రంలోని యువత కోసం విస్తృత స్థాయి ఏఐ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తారు. అలాగే, ఈ ఏఐ హబ్ ద్వారా విశాఖపట్నానికి మరిన్ని గ్లోబల్ పెట్టుబడులను ఆకర్షించే అవకాశముంది. తద్వారా టెక్నాలజీ, ఇన్నోవేషన్ రంగాల్లో విశాఖ ప్రధాన కేంద్రంగా మారుతుంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కల్పనతోపాటు వ్యాపార అనుకూల విధానాలను అమలు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను జాతీయ స్థాయి ఎఐ ఎక్సలెన్స్ సెంటర్ గా అభివృద్ధి చేయడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం.

గూగుల్ చేపట్టే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ద్వారా విశాఖపట్నాన్ని ఏఐ సిటీగా మార్చబోతోంది. విశాఖలో ఏర్పాటుచేసే డేటా సెంటర్ ద్వారా గూగుల్ తన పూర్తి కృత్రిమ మేధ వ్యవస్థను అమలు చేసి, భారతదేశంలో AI ఆధారిత ట్రాన్సఫర్మేషన్ ను వేగవంతం చేయనుంది. ఈ కొత్త AI హబ్ లో అత్యాధునిక AI మౌలిక సదుపాయాలు, డేటా సెంటర్ సామర్థ్యం, భారీ స్థాయి ఇంధన వనరులు, ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్‌లను ఒకేచోట సమన్వయపరచి, విశాఖపట్నాన్ని భారతదేశ AI(ట్రాన్సఫర్మేషన్ కేంద్రంగా నిలబెడుతుంది. గూగుల్ గ్లోబల్ నెట్‌వర్క్‌తో సముద్ర గర్భ, భూభాగపు కేబుల్ కనెక్టివిటీ ద్వారా అనుసంధానించి, క్లీన్ ఎనర్జీతో పనిచేసే విధంగా ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అంచనా ప్రకారం, ఈ ప్రాజెక్ట్ 2028-2032 కాలంలో సగటున సంవత్సరానికి రూ.10,518 కోట్ల జీఎస్‌డీపీ వాటాతోపాటు సుమారు 1,88,220 ఉద్యోగాలను సృష్టిస్తుంది. గూగుల్ క్లౌడ్ ఆధారిత ఉత్పత్తుల ద్వారా సంవత్సరానికి రూ.9,553 కోట్ల అదనపు ఆదాయం సమకూరుతుంది. మొత్తం ఐదేళ్లలో సుమారు రూ.47,720 కోట్ల ఆర్థిక లక్ష్యాన్ని చేరుకోనుందని అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ఆమోదం పొందింది. ప్రాజెక్టును వేగవంతంగా ప్రారంభించడానికి వీలుగా సింగిల్ విండో క్లియరెన్స్, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, రెన్యువబుల్ ఎనర్జీ, ప్లగ్-అండ్-ప్లే మౌలిక వసతులను ఏపి ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు, ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ శాఖలు సమన్వయంతో అందించేవిధంగా ఏర్పాట్లు చేశారు.

# దేశప్రగతిలో ఏపీ కీలకపాత్ర



(మొదటి పేజీ తరువాయి)

రాబోయే పార్లమెంట్ సమావేశానికి వ్యూహరచన వంటి అంశాలపై చర్చించారు.

వైఎస్సార్సీపీపై ఘాటు వ్యాఖ్యలు: ఈ సమావేశంలో చంద్రబాబు వైఎస్సార్సీపీ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "జగన్ పార్టీ నేర కార్యకలాపాలకు పెట్టింది పేరుగా మారింది. తామే నేరాలు చేసి వాటిని టీడీపీపై నెట్టడం వైఎస్సార్సీపీకి పరిపాటిగా మారింది," అని అన్నారు. "మూరు?డు, క్రూరుడు అంటే జగన్, అతని అనుచరులకే సరిపోతుంది. క్రిమినల్ మాస్టర్ మైండ్ అంటే జగనే ఉదాహరణ" అని తీవ్రంగా విరుచుకుపడ్డారు.

వివేకా హత్య తరహా కుట్రలు: "జగన్ శైలిలోనే మళ్లీ రాష్ట్రంలో అస్థిరత సృష్టించే ప్రయత్నం జరుగుతోంది. వివేకా హత్య తరహాలో మళ్లీ అలజడి సృష్టించే ప్రయత్నాలు కనిపిస్తున్నాయి," అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. "పార్టీ ఎంపీలు అప్రమత్తంగా ఉండాలి. నేరాలకు అడ్డుకట్ట వేయాలి. ఎవరూ కుట్రలకు బలి కాకూడదు" అని సూచించారు.

నకిలీ మద్యం కేసుపై వ్యాఖ్యలు: ఎంపీలతో మాట్లాడుతూ "నకిలీ మద్యం వ్యవహారం కూడా వైఎస్సార్సీపీ సృష్టించిన మరో రాజకీయ నాటకం. వివేకా హత్యలా, ఇది కూడా కుట్ర పూరిత వ్యవహారం. దర్యాప్తు సాగుతున్న కొద్దీ అనేక విషయాలు వెలుగుచూస్తున్నాయి. వైఎస్సార్సీపీ నేతలు తమ నేరాలను దాచుకునేందుకు టీడీపీపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు" అని అన్నారు.

సమ్మిట్‌పై సమీక్షా సమావేశం: మోదీతో భేటీకి ముందు ముఖ్యమంత్రి సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ, వాణిజ్య శాఖ, సీఐఐ ప్రతినిధులు పాల్గొన్నారు. చంద్రబాబు మాట్లాడుతూ "సీఐఐ సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులను తీసుకురావడమే కాకుండా, ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పెంచుకోవాలి. ఈ వేదిక సరికొత్త ఆలోచనలకు, ఇన్నోవేషన్ భాగస్వామ్యానికి దారితీయాలి" అని అన్నారు.

ప్రధాన లక్ష్యాలు, థీమ్: ఈ సదస్సు 'టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్-నావిగేటింగ్ ది జియోఎకనామిక్ ఆర్డర్' అనే థీమ్‌తో జరగనుంది. మొత్తం 13 సెషన్లు జరుగుతాయి. ఇందులో 29 మంది వాణిజ్య మంత్రులు, 80 మంది గ్లోబల్ సీఈవోలు, 40 దేశాల ప్రతినిధులు, 13 మంది కేంద్ర మంత్రులు పాల్గొనే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. అమెరికా, యూరప్, మధ్యప్రాచ్యం, ఆసియా, పశ్చిమాసియా దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొంటారని అంచనా.

ఏపీలో నాలుగోసారి సీఐఐ సమ్మిట్: ఈ సమ్మిట్ నవ్యాంధ్రప్రదేశ్‌లో నాలుగోసారి జరుగుతోంది. గతంలో 2016, 2017, 2018 సంవత్సరాల్లో విశాఖపట్నం ఈ సదస్సుకు ఆతిథ్యం ఇచ్చింది. ఇప్పుడు నాలుగోసారి అదే నగరంలో జరిగే ఈ సదస్సు దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారి తీస్తోంది. చంద్రబాబు అధికారులకు సూచిస్తూ, "విశాఖను సుందరంగా తీర్చిదిద్దాలి, విదేశీ అతిథులకు అత్యుత్తమ ఆతిథ్యం ఇవ్వాలి. ఈ సదస్సు ద్వారా ఏపీ పెట్టుబడుల గమ్యస్థానంగా నిలవాలి" అని ఆదేశించారు.

గ్రీన్ ఎనర్జీ, టెక్ హబ్ దిశగా ఏపీ: గ్రీన్ ఎనర్జీ, కృత్రిమ మేధస్సు, డిజిటల్ ఇన్నోవేషన్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆదర్శంగా మారుతోందని చంద్రబాబు పేర్కొన్నారు. "గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, వంటి గ్లోబల్ టెక్ దిగ్గజ సంస్థలు రాష్ట్రంపై దృష్టి సారిస్తున్నాయి. త్వరలోనే ఏపీ కృత్రిమ మేధస్సు, ఇన్నోవేషన్ హబ్‌గా మారుతుంది" అని అన్నారు. సదస్సు ఏర్పాట్లకు సమయం తక్కువగా ఉండటంతో అధికారులు వేగంగా సన్నాహాలు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ, సీఐఐ ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు.

"ఏపీని గ్లోబల్ ఎకానమిక్ మ్యాప్‌లో ముందుండే రాష్ట్రంగా మార్చాలన్నదే మా లక్ష్యం. టెక్నాలజీ, విశ్వాసం, వాణిజ్య భాగస్వామ్యం ఈ సదస్సు ప్రధాన సూత్రాలు అవుతాయి" అని చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖ సదస్సు రాష్ట్ర భవిష్యత్తుకు మార్గదర్శిగా, పెట్టుబడుల ప్రవాహానికి వేదికగా నిలుస్తుందని ఆయన నమ్మకంగా చెప్పారు.

## రాజధాని అభివృద్ధి యాత్ర ఆరంభం



(మొదటి పేజీ తరువాయి)

రాజధాని నిర్మించగలరా అని అనుమానపడ్డారు. సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించాం. భూమి కోసం ఎదురుచూస్తున్న సమయంలో అమరావతి రైతులు నాకు దారి చూపారు. రాజధాని నిర్మాణానికి భూ సమీకరణ అనే కొత్త విధానాన్ని తెచ్చాం. సమీకరణ విధానాన్ని విజయవంతం చేసిన చరిత్ర అమరావతి రైతులదే. ప్రపంచంలో ఎక్కడా ల్యాండ్ పూలింగ్ విధానం లేదు...మనమే ఈ విధానాన్ని తెచ్చాం... సక్సెస్ చేశాం. అమరావతి పనుల రీ-స్టార్ట్ తర్వాత మొదటిగా సీఆర్డీఏ బిల్డింగ్ ప్రారంభమైంది.. నాకు సంతోషంగా ఉంది. సీఆర్డీఏ భవన ప్రారంభం రాజధాని అభివృద్ధి యాత్రకు ఆరంభం."అని ముఖ్యమంత్రి వివరించారు.

**రాజధాని పోరాటంలో జోలె పట్టాను :** "రాజధాని కోసం అమరావతి మహిళా రైతులు రోడ్డెక్కి పోరాడారు...గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేశారు. రైతుల ఉద్యమానికి మద్దతుగా నేను కూడా జోలె పట్టాను...ఉద్యమానికి అండగా నిలిచాను. కష్టాలు మరిచిపోవద్దు... రైతులు చేసిన త్యాగాల ఫలితాలను రైతులే అనుభవించాలి.. నేను దానికి పూర్తిగా కట్టుబడి ఉన్నాను. ఫేజ్-1లో ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చారు. భూములిచ్చినందుకు గత పాలకులు మిమ్మల్ని నానా హింసలు పెట్టారు. రాజధాని ఎడారి అన్నారు... వేశ్యల రాజధాని అన్నారు. ఎంతో అపహాస్యం చేశారు. రైతులకు రెట్టింపు గౌరవం దక్కేలా... రెట్టింపు ఫలాలు అనుభవించేలా చేస్తాం. అమరావతి ఓ మునిసిపాలిటీగా మిగిలిపోకూడదంటే అందుకు తగ్గ మౌలిక సదుపాయాలు అవసరం. అమరావతి పరిపాలనకు కేంద్ర బిందువుగా ఉంటుంది. రైతులు వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటే అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు. ఇంటికో పారిశ్రామికవేత్త విధానం అమరావతి నుంచే ప్రారంభం కావాలి. అమరావతి అభివృద్ధికి ఆటంకాలు లేవు. అమరావతిని క్వాంటం వ్యాలీ చేస్తున్నాం... విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. ఒకప్పుడు ఐటీ.. ఇప్పుడు క్వాంటం, డేటా సెంటర్, ఏఐ వంటి టెక్నో రంగాలదే హవా. అమరావతి రైతుల అభివృద్ధికి అండగా ఉంటాం... చేయూతనిస్తాం. రాజధాని అమరావతి పునాదులు చాలా బలంగా ఉన్నాయి. దేశంలోని పవిత్ర దేవాలయాలు, మసీదులు, చర్చిల నుంచి మట్టి, జలాలు తెచ్చి శంకుస్థాపన చేశాం. రాజధాని అభివృద్ధి కోసం ప్రతి రోజూ వేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తాను. అమరావతి రైతులను మరిచేదే లేదు. త్వరలో భూములిచ్చిన రైతులతో ప్రత్యేకంగా సమావేశం అవుతా. అందరం కలిసి రాజధానిని అభివృద్ధి చేసుకుందాం." అని సీఎం చెప్పారు.

**రాజధాని రైతుల సమస్యల పరిష్కార బాధ్యత ఆ ముగ్గురిదే** "రాజధాని రైతులకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూస్తాం. రైతులకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం. రాజధాని రైతుల సమస్యలు పరిష్కరించే బాధ్యతను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తీసుకోవాలి. రైతులతో నిరంతరం మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యతను ఈ ముగ్గురు తీసుకుంటారు. అప్పటికీ ఇంకా పరిష్కారం కాని సమస్యలేమైనా ఉంటే నేను బాధ్యత తీసుకుంటాను. హైటెక్ సిటీ నిర్మాణం మొదలు పెట్టే నాటికి అక్కడ ఎకరం రూ.లక్ష ఉండేది...ఇప్పుడు రూ.177 కోట్లకు చేరింది. అమరావతి ప్రాజెక్టు సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో నిర్మిస్తున్నాం... విమర్శలు చేసే వారంతా ఈ విషయాన్ని గమనించాలి. ఒకసారి జరిగిన తప్పుకు రైతులతో పాటు రాష్ట్రం ఎంత నష్టపోయిందో అందరికీ తెలుసు. మళ్లీ అలాంటి తప్పులు జరగకూడదు. కూటమి ప్రభుత్వం శాశ్వతంగా ఉండాలి.

# కూటమి ప్రభుత్వంతోనే బీసీ వర్గాల అభివృద్ధి



(మొదటి పేజీ తరువాయి)

"మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలవుతోందా? మెనూ ప్రకారం ఆహారం అందుతున్నదా?" అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆదివారం కావడంతో గురుకుల పాఠశాల వద్దకు వొచ్చిన విద్యార్థుల తల్లులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది . ప్రభుత్వం ఐ వి ఆర్ ఎస్ ద్వారా ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని, మరింత మెరుగ్గా పౌర సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

స్త్రీ శక్తి మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో ప్రయోజనం పొందుతున్నామంటూ మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.

విద్యార్థుల భద్రత కు ఆరోగ్య సంరక్షణ కు పెద్ద పీట వేసే క్రమంలో "ప్రతి వసతి గృహం, పాఠశాలలో సీసీ కెమెరాలు, మినరల్ వాటర్ ప్లాంట్లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి సవిత తెలియ చేశారు. విద్యార్థులకు ప్రతి వారం వైద్య పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. తల్లిదండ్రులతో విద్యార్థులు మాట్లాడేందుకు కాయిన్ బాక్స్ ఫోన్ సౌకర్యం కల్పించాం" అని తెలిపారు. ప్రస్తుతం అద్దె భవనంలో ఉన్న ఈ గురుకుల పాఠశాలకు త్వరలో స్వంత భవనం నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ "ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల అంచనా లకు అనుగుణంగా సంక్షేమం మరియు అభివృద్ధి పథకాలను వేగంగా అమలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కష్టాల్లో ఉన్న కుటుంబాలకు సమయానుకూల సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.

# జీఎస్టీ తగ్గింపుతో ప్రజల్లో ఆనందం

(మొదటి పేజీ తరువాయి)

టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ నేతృత్వంలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తో జన సమీకరణ ఏర్పాట్లపై విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. నంద్యాల పట్టణంలోని ఎన్టీఆర్ మున్సిపల్ టౌన్ హాల్ లో జరిగిన సమావేశానికి పరిశీలకులుగా పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, నంద్యాల అసెంబ్లీ టిడిపి పరిశీలకుడు ఆలం నరస నాయుడు హాజరయ్యారు. తెలుగుదేశం,బిజెపి, జనసేన పార్టీల బూత్, యూనిట్, క్లస్టర్ స్థాయి ఇన్చార్జిలు,నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రసంగించారు. ఉమ్మడి జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన విజయవంతం కోసం భారీగా జన సమీకరణ చేస్తున్నట్లు వెల్లడించారు. నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 25,000 మందికి పైగా జన సమీకరణ కోసం నంద్యాల మున్సిపాలిటీలోని వార్డుల వారీగా,నంద్యాల మండలం, గోసుపాడు మండలాల్లోని అన్ని గ్రామాల వారీగా ప్రత్యేకంగా బస్సులు, వాహనాలు కేటాయింపు, భోజన సౌకర్యం, సభా స్థలం వద్దకు చేరిక, తిరిగి అక్కడినుండి సొంత ప్రాంతాలకు చేరవేత పై అన్ని మౌలిక సదుపాయాలతో ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. కూటమి పార్టీల నాయకులు సమన్వయంతో ప్రధాని పర్యటన ను విజయవంతం చేయాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. కేంద్రంలోని కూటమి ప్రభుత్వం జీఎస్టీని తగ్గించడంతో ప్రజలపై తగ్గిన భారం తో ప్రజల్లో ఆనందం నెలకొని ఉందన్నారు.జీఎస్టీ బహిరంగ సభకు కర్నూలుకు రావాలని,ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలం సందర్శనకు రావాలని ప్రధానిని సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ఆహ్వానించడం, ప్రధాని పర్యటన ఖరారు అవడంతో ఉమ్మడి జిల్లా పారిశ్రామిక అభివృద్ధి మరింత వేగం పుంజుకుంటుందని మంత్రి ఫరూక్ ఆశాభావం వ్యక్తం చేశారు .ప్రధాని మోదీ పర్యటన ఉమ్మడి కర్నూలు జిల్లా వాసులుగా మనందరికీ ఎంతో గర్వకారణమని అన్నారు. క్షేత్రస్థాయిలో కూటమి నాయకులు కార్యకర్తలు బాధ్యతగా కలిసికట్టుగా పనిచేసి ప్రధాని మోదీ పర్యటన బహిరంగ సభ ను విజయవంతం చేయాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు.

**సొంత కుటుంబం కార్యక్రమంలాగా భావించాలి - జన సమీకరణ ఏర్పాట్ల ప్రత్యేక పరిశీలకులు పిలుపు**

నంద్యాల నుంచి భారీగా జన సమీకరణ చేపట్టి ప్రధాని పర్యటన విజయవంతం చేయాలని నియోజకవర్గ జన సమీకరణ ఏర్పాట్ల ప్రత్యేక పరిశీలకులు పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు,శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, టిడిపి నియోజకవర్గ పరిశీలకుడు ఆలం నరస నాయుడు లు పిలుపునిచ్చారు. సన్నాహక సమావేశంలో జన సమీకరణ పై కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి వారు ప్రసంగించారు.పట్టణంలో వార్డుల వారీగా,గ్రామాల వారీగా ఎన్ని బస్సులు, ఏ టైంలో ప్రారంభమవుతాయనే విషయంలో అధికారులు ఏర్పాటు చేస్తున్నారని, అధికారుల క్షేత్రస్థాయి ఏర్పాట్లకు కూటమి పార్టీలోని మనమంతా నిలబడాలని సూచించారు.ప్రధాని సభకు తరలివచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది రవాణా, ఆహార సదుపాయం ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఎవరు పిలిచినా పిలవకపోయినా ఇది మన సొంత కుటుంబాల్లోని కార్యక్రమంగా భావించి కూటమి కార్యకర్తలు నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. నంద్యాల నియోజకవర్గం నుంచి కూటమి పార్టీ నేతలు, గ్రామాలు వారిగా టార్గెట్ పెట్టుకుని జన సమీకరణ చేయాలని పేర్కొన్నారు.ప్రధాని మోదీసభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా సూచించారని అందుకు అనుగుణంగా ఎలాంటి పొరపాట్లు తావు లేకుండా అధికార యంత్రాంగంతో కలిసి, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో భాగస్వామ్యం అవ్వాలని పరిశీలకులు పిలుపునిచ్చారు.ప్రధాని మోదీ పర్యటనకు క్షేత్రస్థాయి ప్రజల నుంచి కూడా ఊహించని స్పందన, అందుకు తగ్గట్లుగా ఏర్పాటు చేయాల్సిన బాధ్యత కూటమి కార్యకర్తలపై ఉందన్నారు.ప్రధాని సభకు తరలి వచ్చే మహిళలు,యువత, వృద్ధులకు తగిన విధంగా రవాణా,ఆహార ఏర్పాట్లు,రవాణా, ఆహారం, తాగునీరు వంటి సదుపాయాలు విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జన సమీకరణ ఏర్పాట్లపై కూటమికి చెందిన పలువురు ముఖ్య నాయకులు ప్రసంగించారు. నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ లో జరిగిన ప్రధాని మోదీ పర్యటన సభ విజయవంతం కోసం సన్నాహక సమావేశానికి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు వెదుర్ల రామచంద్రారావు, ఏవిఆర్ ప్రసాద్, మార్కుఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు,బిజెపి జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు, హాజరయ్యారు

## జి.ఎస్.టి 2.0 పై జిల్లా ఉత్సవ్

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** జి.ఎస్.టి 2.0 పై వినియోగదారులకు పూర్తి అవగాహన కల్పించేందుకు ఈనెల 16 నుంచి 19వ తేదీ వరకు గుంటూరు జిల్లా ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్, జి.ఎస్.టి నోడల్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గుంటూరు ఏ.సి కళాశాల ప్రాంగణంలో ఉత్సవ్ జరుగుతుందని అన్నారు. 16వ తేదీ ఉదయం 10 నుంచి రాత్రి 9 గంటల వరకు ఎగ్జిబిషన్ ద్వారా అమ్మ కాలు జరుగుతాయన్నారు. వీటిలో హెూమ్ అప్లయన్స్, క్రీడా పరికరాలు, మెట్రాస్, జిమ్ ఫిట్నెస్, సోలార్, బుక్స్ స్టేషనరీ, కెమిస్ట్ డ్రగ్గిస్ట్, గృహెూపకర ణాలు, అన్ని రకాల ఎలక్ట్రానిక్స్ వస్తువులు తదితర వాటికి సంబంధించిన దాదాపు 70 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. జిల్లా ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రజా ఫిర్యాదులను సత్వరమేపరిష్కారం



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** జిల్లాలో ప్రజలు నుంచి వివిధ శాఖలకు అందించిన ఫిర్యాదు అర్జీలను దరఖాస్తుదారుల సంతృప్తి స్థాయిని మరింతగా మెరుగుపరిచేలా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి , డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, జిల్లా పరిషత్ సీఈవో వి జ్యోతి బసు,, డ్వామా పిడి శంకర్ ప్రజల నుచి అర్జీలను స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి 228 అర్జీలు ప్రజలు అందించగా, వీటిని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి మాట్లాడుతూ ప్రజలు అందించిన అర్జీలను క్షేత్రస్థాయిలో సక్రమంగా విచారించి పరిష్కరించాలని తెలిపారు. దరఖాస్తుదారులకు నిర్దేశిత మార్గదర్శకాలను పాటిస్తూ కచ్చితంగా ఎండార్స్మెట్లను ఇవ్వాలని తెలిపారు. సోమవారం ప్రజలు అందించిన అర్జీలను సంబంధిత శాఖలు మంగళవారం నుంచే వాటిని పరిష్కార దిశగా తీసుకుంటున్న చర్యలను నిరంతరం ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు.కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవీంద్ర బాబు, పశుసంవర్ధక శాఖ జె డి ఏ సత్యనారాయణ, డిటిసి సీతారామిరెడ్డి, జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి, లీడ్ బ్యాంకు మేనేజర్ మహిపాల్ రెడ్డి, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట కృష్ణయ్య, జిల్లా నైపుణ్యాభివృద్ధి. అధికారి సంజీవ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ సి ఐ అధికారులతో చైర్మన్ లావు సమావేశం



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** విజయవాడలోని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రీజనల్ ఆఫీసులో. సోమవారం. ఎఫ్సీఐఏపీ చైర్మన్, ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఎఫ్ సి ఐ ఏ పి చైర్మన్. నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కన్సల్టేటివ్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. అధికారులు, సంబంధిత సభ్యులు పాల్గొన్నారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించడం జరిగింది. రాష్ట్రంలో ధాన్యం సేకరణకు సంబంధించి,.. గతేడాది ఖరీఫ్ సీజన్లో 16 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగా,, ఈ ఖరీఫ్ సీజన్లో 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని, అలాగే రాబోయే రబీ సీజన్ పంట ఎక్కువ సేకరణ చేయాలని కోరడం జరిగింది. ఎఫ్సీఐ యొక్కగోడౌన్స్ ను రైతులకు ఎక్కువ అందుబాటులో ఉంచేలా, అలాగే ఎఫ్సీఐ గోదాముల నిర్మాణానికి ప్రభుత్వం తరఫున భూములు ఇస్తాం. శ్రీకాకుళం, విజయనగరం, పల్నాడులో నూతన గోదాములు నిర్మించే అంశం గురించి కోరడం జరిగింది. గోదాముల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయాలని ఎఫ్సీఐ%×% భావిస్తుంది, గోదాముల ద్వారా దాదాపు 45 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తాం. ఎఫ్ సి ఐ సభ్యులు 20 రోజుల్లో గోదాముల పరిశీలనకు వెళ్తారు, దీని ద్వారా ధాన్యం సేకరణ ఎలా జరుగుతుంది, రైతుల సాధక బాధలు ఏంటనే విషయాన్ని పరిశీలించడానికి వీలు కలుగుతుంది. ప్రోటీన్ లతో తయారు చేస్తున్న బియ్యం రకంపై ప్రజల్లో ప్లాస్టిక్ బియ్యమనే అపోహలు ఉన్నాయని, వాటిపై పరిశీలన చేసి ఈ రకాన్ని వాడాలని సూచించడం జరిగింది.

## రెండుస్లాబుల జీఎస్టీ పై అవగాహనా




**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్)** సామాన్య మధ్యతరగతి కుటుంబాలు నిత్యం వినియోగించే అనేక వస్తువులపై ఐదు శాతం లోపు జీఎస్టి అమలు కావడం వల్ల వినియోగదారుల వ్యయంలో కొంత ఆదా అవుతుందని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహబూబ్ సుభాని పేర్కొన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా సోమవారం పంచాయతీరాజ్, మండల పరిషత్, ఎమ్మార్వో కార్యాలయాల్లోని, ఉద్యోగులతో పట్టణంలో ప్రజలకు అవగాహన కల్పించే తీరుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల తహసిల్దార్ కేవీ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ర్యాలీని ప్రారంభించారు. గాంధీ చౌక్, బోస్ రోడ్ ల మీదుగా ర్యాలీ కొనసాగింది. కార్యక్రమాన్ని
ఉదేశించి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహబూబ్ సుభాని మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

## వసతి గృహాల్లో కనీస వసతులు తప్పనిసరి



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు, కేజీబీవీలు, గురుకులాల్లో భోజనం, తాగు నీరు, వసతులు, ప్రథమ చికిత్స, పారిశుద్ధ్యం వంటి కనీస వసతుల కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంరంక్షణే ప్రప్రథమ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రభుత్వ హాస్టళ్లపై తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు.
సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో సంక్షేమ హాస్టళ్లు, కేజీబీవీలు, గురుకులాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.
సీజనల్ వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. డయేరియా, వివిధ రకాల జ్వరాలు నమోదైతే ఎలా స్పందించాలో తెలుపుతూ మెటీరియల్ పంపిణీ చేయాలన్నారు.
కాచి వడగట్టిన నీటిని మాత్రమే విద్యార్థులకు అందించాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులు శుభ్రపరిచి ఆర్వో ప్లాంట్లకు మరమ్మతులు చేయించాలన్నారు. అన్ని వసతి గృహాల్లో మూడు రోజుల్లోగా తాగు నీటి పరీక్షలు నిర్వహించి నివేదిక సమర్పించాలన్నారు. బయటినుంచి ఆహార పదార్థాలను నిషేధించాలన్నారు. వసతి గృహాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను ఆదేశించారు.
వసతి గృహాల్లో పదవతరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. నిర్బంధ విద్యను అభ్యసించే హాస్టల్ విద్యార్థులు ఎట్టిపరిస్థితుల్లోనూ ఫెయిల్ అవ్వకూడదన్నారు. వంద శాతం పాస్ పర్సెంటేజీ సాధించేందుకు రిసోర్స్ గ్రూపు ఏర్పాటు చేసి అత్యున్నత ఫలితాలు సాధించిన ఉపాధ్యాయుల మార్గాలు అందరు ఉపాధ్యాయులు ఫాలో అయ్యేలా చూడాలన్నారు.
ఈ కార్యక్రమంలో డీఈవో చంద్రకళ, డీఎంహెచ్వో రవి, డీపీఓ నాగేశ్వర్ నాయక్, సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపుకు చర్యలు



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపు కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బిల్లులను నిధి పోర్టల్ ల్లో ఈ నెల 16వ తేదీలోపు చేయాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం బిల్స్ నిధి పోర్టల్లో అప్ లోడ్ అంశంపై నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తమ చాంబర్ లో ఇంజినీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మేయర్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు పారదర్శకంగా ఉండెందుకు నిధి పోర్టల్లో ఆన్ లైన్ ద్వారా అప్ లోడ్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసిందని, అందుకు అనుగుణంగా అప్ లోడ్ చేయాలన్నారు. ఈ నెల 16వ తేదీ గడువుగా నిర్దేశించుకొని అప్ లోడ్ పూర్తి చేయాలన్నారు.
కమిషనర్ తొలుత ఏఈల వారీగా జరిగిన పనులు, అప్ లోడ్ చేసిన బిల్లుల వివరాలను పరిశీలించి, మాట్లాడుతూ బిల్లులను నిధి పోర్టల్ ల్లో అప్ లోడ్ చేయడంలో ఏఈలు జాప్యం చేస్తున్నారని, 16వ తేదీ అనంతరం పెండింగ్ ఉండే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే పలుమార్లు మీటింగ్ లు ఏర్పాటు చేసి బిల్లుల అప్ లోడ్ పై సమీక్షించామన్నారు. నిధి పోర్టల్లో బిల్లుల అప్ లోడ్ లో ఏమైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే సంబందిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ, వేగవంతంగా చేసేలా డిఈఈలు భాధ్యత తీసుకోవాలని ఆదేశించారు.
సమావేశంలో ఎస్ఈ (ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, ఈఈలు కోటేశ్వరరావు, వేణుగోపాల్, విష్ణు, డిఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## తల్లికి వందనం పెండింగ్ నిధుల విడుదలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్..!

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** తల్లికి వందనం పెండింగ్ నిధుల విడుదల పై కీలక అప్డేట్. సూపర్ సిక్స్ పథకం అమల్లో భాగంగా ప్రభుత్వం జూన్ నెలలోనే అర్హులైన తల్లుల ఖాతాల్లో నిధులు విడుదల చేసింది. అర్హత ఉండీ నిధులు అందని వారి నుంచి దరఖాస్తులు స్వీకరించింది. తల్లికి వందనం పథకం నిధులు 2.79 లక్షల మందికి ఇంకా పెండింగ్లో ఉన్నాయి. దీంతో, తల్లులు వాటి కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వం వీరికి నిధుల చెల్లింపు పైన కసరత్తు చేస్తోంది. కూటమి ప్రభుత్వం ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు తల్లికి వందనం పథకం కింద రూ. 13 వేలు జమ చేసింది. జూన్లో 63,77,898 మంది విద్యార్థులకు సంబంధించి 8291.27 కోట్ల రూపాయలు తల్లుల ఖాతాలో జమయ్యాయి. కొంతమంది తల్లుల ఖాతాల్లో నిధుల జమపై ప్రతిష్టంభన ఏర్పడింది.
వేర్వేరు కారణాల వల్ల నిధుల జమకాక సచివాలయాల్లో గ్రీవెన్సు ద్వారా తిరిగి దరఖాస్తులు చేసుకున్న వారిలో 2,79,720 మందికి రూ. 363.64 కోట్లు విడుదలకు దాదాపు రెండు నెలల క్రితమే ప్రభుత్వం అంగీకారం తెలిపింది. ఈ ప్రక్రియ ప్రాసెస్లో ఉందని ప్రభుత్వం వెల్లడించింది. సచివాలయాల్లో పెద్ద ఎత్తున గ్రీవెన్సులో దరఖాస్తు చేసిన వారికి ఇంతవరకు ఎటువంటి సమాచారమూ రాలేదు.
దీంతో, విద్యార్థుల తల్లులు గ్రామ, వార్డు సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అన్ని అ-ర్హతలు ఉన్నప్పటికీ పాఠశాలల్లో చైల్డ్ ఇన్ఫోలో విద్యార్థుల వివరాల నమోదులో సాంకేతికంగా చిన్నపాటి తప్పు దొర్లినా తల్లుల ఖాతాల్లో నిధులు జమకాలేదని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం విధించిన నిబంధనల ప్రకారం... విద్యార్థులు, వారి తల్లి, తండ్రి లేక సంరక్షకుల ఆధార్ నెంబర్లు చెల్లుబాటులో ఉండాలి. సరాసరి నెలకు 300 యూనిట్లకు మించి కరెంటు వినియోగం ఉండరాదు. ఆదాయం పన్ను చెల్లించేవారు ఈ పథకానికి అనర్హులుగా ప్రభుత్వం పేర్కొంది.
అయితే, ఎక్కువమంది 300 యూనిట్ల విద్యుత్ వినియోగం కింద అనర్హులుగా నిలిచారని అధికారులు చెప్తున్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా కొంతమంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ. 7 వేలు, కొందరికి రూ. 8 వేలు, మరికొందరికి రూ. 9 వేలు జమ అయ్యాయి. దీంతో, ఇప్పుడు వీరి నిధుల విషయం పైన కసరత్తు మొదలైనట్లు సమాచారం. త్వరలోనే వీరి ఖాతాల్లో నిధుల విడుదల దిశగా నిర్ణయం జరగనుంది.

## 28 ఫిర్యాదుల పరిష్కరించిన కమిషనర్




**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** గుంటూరు నగరపాలక సంస్థ ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ కు అన్ని విభాగాల అధికారులు హాజరు కావాలని, ప్రజలు అందించే ఫిర్యాదులు, అర్జీలను నిర్దేశిత గడువు మేరకు పరిష్కారం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులకు స్పష్టం చేశారు. సోమవారం క్యాంప్ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో జరిగిన పిజిఆర్ఎస్ లో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 28 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.
అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా మేయర్ తో కలిసి ప్రజల నుండి అర్జీలు తీసుకొన్న కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలన్నారు. సోమవారం జరిగే కార్యక్రమానికి క్షేత్ర స్థాయి అధికారులు కూడా హాజరైతే సమస్యల పరిష్కారం తేలికవుతుందని పేర్కొన్నారు. అర్జీలు బియండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. ప్రతి విభాగంలో పిజిఆర్ఎస్, గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించాలన్నారు. అర్జీల పరిష్కారంపై జిఎంసి పిఎంయు బృందం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు ఆర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు.
పిజిఆర్ఎస్ ద్వారా 47 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 8, ఇంజినీరింగ్ విభాగం 18, రెవెన్యూ విభాగం 10, ప్రజారోగ్య విభాగం 6, ఉపా సెల్ విభాగం 4 , అకౌంట్స్ విభాగానికి సంబందించి 1 ఫిర్యాదు అందాయన్నారు.
కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్. శ్రీనివాస్, బి. శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

## కాజ గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను సోమవారం టీడీపీ నాయకులు బాధితుల ఇంటికి వెళ్లి అందజేశారు. మంగళగిరి మండలం కాజ గ్రామంలో అర్ధల సాంబశివరావు కి రూ 45,000,మాణిక్యాల శ్రీలక్ష్మి కి రూ. 20,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి చెక్కులు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్?కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గాదె పిచ్చిరెడ్డి,మాణిక్యాల రవి, కుక్కమళ్ళ విక్రమ్ బాబు, అర్ధల గోపి రాజు, చింకా కోటేశ్వరరావు, ఆర్ల పున్నయ్య, పల్లబోతుల శివసాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## అన్నా క్యాంటీన్లలో పరిశుభ్రత పాటించాలి



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్టు ఫైల్)** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్నక్యాంటీన్లలో పరిశుభ్రత పాటిం చాలని, పర్యవేక్షణ కోసం విధులు కేటాయించిన వార్డ్ సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షణ చేసి, ఏమైనా లోపాలు గుర్తిస్తే నివేదిక ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం పల్నాడు బస్టాండ్ సెంటర్లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్ల పరిసరాల్లో ఆహారం తీసుకునే వారికి ఇబ్బంది లేకుండా పరిశుభ్రత పాటించాలన్నారు. వ్యర్థాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ప్రతి రోజు ప్రభుత్వ నిర్దేశిత సమయంలో ఆహారం అందుబాటులో ఉండేలా, మౌలిక వసతులు కల్పించేలా పర్యవేక్షణ కోసం వార్డ్ సచివాలయ కార్యదర్శులను కేటాయించామని, వారు నిర్దేశిత సమయంలో క్యాంటీన్లో ఉండాలన్నారు. క్యాంటీన్ పరిసరాల పరిశుభ్రంకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రధానంగా త్రాగునీరు, పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## సైడ్ కాల్వల ఆక్రమణలు తొలగించాలి



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్)** స్పెషల్ డ్రైవ్ పారిశుధ్య పనులకు కాలువల మీద ఆక్రమణలు ఇబ్బందికరంగా ఉన్నాయని, ప్రజల స్వచ్ఛందంగా తమ ఇళ్ళ ముందు కాలువలపై ఆక్రమణలు తీసివేయాలని, వాతావరణ పరిస్థితులు కనుగుణంగా అంటువ్యాధులు ప్రబలకుండా పురపాలక సంఘం శానిటేషన్ విభాగం చేపడుతున్న కార్యక్రమాలకు సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక వార్డు ప్రజలను ఉద్దేశించి అన్నారు. పురపాలక సంఘ పరిధిలోని పదవ వార్డులో స్పెషల్ డ్రైవ్ శానిటేషన్ పనులను సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక క్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పలుచోట్ల కాలువలపై ఉన్న ఆక్రమణలు తొలగించాలని ఆ ప్రాంత ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ తాడి బోయిన రాధిక మీడియాతో మాట్లాడుతూ పురపాలక సంఘ శానిటేషన్ విభాగం ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించేందుకు వీలుగా ప్రజలు సహకరించాలని కోరారు. వర్షాకాలం నీటి నిల్వలు లేకుండా ఇంటి పరిసరాలను చూసుకోవాలన్నారు. దోమల వృద్ధిని నిరోధించే విషయంలో, ప్రజలు సహకరించాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత రెండు అవసరమే అన్నారు. స్పెషల్ డ్రైవ్ శానిటేషన్ పనుల పరిశీలనలో చైర్ పర్సన్ వెంట ఎం హెచ్ ఓ, ఎం ఏసు బాబు, శానిటేషన్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఉన్నారు.

## 14 నుండి ఏ.పి.ఎస్.పి.ఎఫ్ క్రీడా పోటీలు

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం (ఏ.పి.ఎస్.పి.ఎఫ్) రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ఈ నెల 14 నుండి 23వ తేదీ వరకు జరగనున్నాయని ఏ.పి.ఎస్.పి.ఎఫ్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ / డిఎస్పీ ఆర్.వి.ఎస్.ఎన్. మల్లికార్జున రావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అక్టోబర్ 23న జరగనున్న 34వ ఏ.పి.ఎస్.పి.ఎఫ్
వ్యవస్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ఈ నెల14వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరుగుతాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విభిన్న యూనిట్లలో పనిచేస్తున్న క్రీడాకారులు, అథ్లెట్లు, వాలీబాల్, బ్యాడ్మింటన్, 100 మీటర్ల పరుగు, 400 మీటర్ల పరుగు, 5 కి.మీ పరుగు మొదలైన ఈవెంట్లలో పాల్గొంటారని చెప్పారు. ఈ క్రీడల ప్రారంభోత్సవం మరియు ముగింపు వేడుకలకు రాష్ట్ర హెూం మంత్రి, ఇతర ప్రముఖులు హాజరు కానున్నారని వివరించారు.

## ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్




స్టాకహోం : 'ఆవిష్కరణల ఆధారిత ఆర్థిక వృద్ధిపై' పరిశోధనలకు గానూ ఈ ఏడాది ముగ్గురు ఆర్థిక వేత్తలు జోయల్ మోకిర్, ఫిలిప్ అగియన్, పీటర్ హెూవిట్లకు ఆర్థిక శాస్త్రంలో నోబెల్ పురస్కారం లభించింది. వీరిలో జోయల్ మోకిర్కు బహుమతిలో సగం మొత్తం చెందుతుంది. సాంకేతిక పురోగతి ద్వారా సుస్థిర వృద్ధిని సాధించేందుకు ముందస్తుగా అవసరమైన వాటిని గుర్తించడానికి ఆయన కృషి చేశారు. మిగిలిన సగం మొత్తాన్ని అగియన్, హెూవిట్ పంచుకుంటారు. సుస్థిరమైన అభివృద్ధి లేదా పురోగతి అనేది సరికొత్త సాధారణ స్థాయికి మారేందుకు గల కారణాలు వెల్లడించడానికి చారిత్రక వనరులను ఒక మార్గంగా మోకిర్ ఉపయోగించారు. ఈ సుస్థిర వృద్ధి వెనుక గల మెకానిజంను అగియన్, పీటర్ హెూవిట్ కూడా అధ్యయనం చేశారు. 1992లో వారు సృజనాత్మక విధ్వంసం అని పిలిచే ఒక గణిత నమూనాను రూపొందించారు. ఈ మేరకు వారు ఒక వ్యాసం కూడా రాశారు. ఇక్కడ సృజనాత్మక విధ్వంసం అంటే కొత్తదైన, మెరుగైన ఉత్పత్తి మార్కెట్లోకి ప్రవేశిస్తే, కంపెనీలు పాత ఉత్పత్తులను తక్కువ మొత్తాలకు విక్రయించడమని వారు పేర్కొన్నారు. 'సృజనాత్మకమైన విధ్వంసం ద్వారా సుస్థిర వృద్ధి సిద్ధాంతాన్ని రూపొందించినందుకు' గానూ వీరికి ఈ పురస్కారం ఇస్తున్నట్లు నోబెల్ కమిటీ ఒక ప్రకటన విడుదల చేసింది.
వీరిలో జోయెల్ మోకిర్ నెదర్లాండ్స్లో జన్మించారు. అమెరికాలోని నార్త్ వెస్ట్రన్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్గా వున్నారు. ఫిలిప్ అగియన్ ఫ్రాన్స్లోని ఒక ఉన్నత విద్యా, పరిశోధన సంస్థ అయిన కాలేజ్ డి ఫ్రాన్స్లో, పారిస్లోని ఐఎన్ఎస్ఇఎడి, యుకెలోని లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్లలో ప్రొఫెసర్గా సేవలందిస్తున్నారు. పీటర్ హెూవిట్ అమెరికాలోని బ్రౌన్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్గా ఉన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసిలు అందజేత

**గన్నవరం, అక్టోబరు 13 (జర్నలిస్ట్ ఫైల్)**

గన్నవరం నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రోగులకు వైద్య చికిత్స నిమిత్తం రూ.13 లక్షల విలువ గల ఎల్ఓసి లను ప్రభుత్వ విప్,గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మంజూరు చేయించారు. గన్నవరం నియోజకవర్గానికి చెందిన ఏడుగురు రోగులు వివిధ కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు కారణంగా వైద్య చికిత్సకు ప్రభుత్వం నుండి సాయం ఇప్పించాలంటూ యార్లగడ్డ ను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వెంకట్రావు ముఖ్యమంత్రి సహాయ నిధికి సిఫారసు చేసి వారికి ఆర్థిక సాయాన్ని మంజూరు చేయించారు. ఈ మేరకు ఆదివారం ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వీటిని రోగుల కుటుంబ సభ్యులకు అందించారు. విజయవాడ రూరల్ మండలం ఎనికెపాడు కు చెందిన వల్లభనేని ప్రసాదరావుకు రూ.1.50 లక్షలు, ఇదే మండలం అంబాపురం గ్రామానికి చెందిన బకరు శ్రీ మహాలక్ష్మికి రూ. 2లక్షలు, ఉంగుటూరు గ్రామానికి చెందిన కలపాల ప్రకాశంకు రూ. 1.50 లక్షలు, ఉంగుటూరు మండలం పొట్టిపాడు గ్రామానికి చెందిన తాడంకి జమీమా పసిబిడ్డ వైద్య చికిత్స కు రూ.3 లక్షలు, బాపులపాడు మండలం బొమ్మలూరు గ్రామానికి చెందిన మట్టా నాగలక్ష్మి చంటిబిడ్డ వైద్య ఖర్చులకు రూ. 1.25 లక్షలు, ఇదే మండలం కోడూరుపాడు గ్రామానికి చెందిన షేక్ రిజ్వానా కుమార్తె వైద్య ఖర్చులకు రూ. 3 లక్షలు, వేలేరు గ్రామానికి చెందిన సరిపల్లి సునీత వైద్య ఖర్చులకు రూ. 75 వేలు చొప్పున ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన మొత్తం రూ. 13 లక్షల విలువ చేసే ఎల్ఓసి లను రోగుల కుటుంబ సభ్యులకు యార్లగడ్డ అందజేశారు.

## జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడిని రాజ్యాంగం మీద జరిగిన దాడిగా గుర్తించాలి



**గన్నవరం, అక్టోబరు 13 (జర్నలిస్ట్ ఫైల్)**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, ధర్మ ముసుగులో అధర్మ వాదులు చేస్తున్న రాజ్యాంగ చట్ట వ్యతిరేక శక్తుల దాడులను తిప్పికొట్టాలని గన్నవరం నియోజకవర్గ ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ మంద వేణు మాదిగ డిమాండ్ చేశారు ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల ప్రకారం నున్న గ్రామంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలతో పాటు అన్ని కుల సంఘాలతో సమావేశం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ సిజె మీద దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చెయ్యాలని దాడి వెనక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్ష పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలని ఇలాంటి సంఘటనలు జరగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈనెల 13న కలెక్టర్ కార్యాలయము ముందు నిరసన 17న నియోజకవర్గంలోని అన్ని మండల కార్యాలయం ముందు నిరసన నిర్వహించి సెప్టెంబర్ 23న చలో అమరావతి జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నున్న గ్రామం మాజీ సర్పంచ్ కర్రే విజయకుమార్ మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి పైనే దాడి జరిగితే సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు ఈ దాడిని సమాజంలో ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ విజయవాడ రూరల్ మండలం ఇంచార్జ్ కొక్కిలిగడ్డ కమల్ రాజు మాదిగ ఎంఎస్పీ ఇన్చార్జ్ పురిటిగడ్డ దేవదాసు మాదిగ వి హెచ్పీ ఎస్ కృష్ణ జిల్లా అధికార ప్రతినిధి పచ్చిగ ళ్ళ భాస్కర్ మండల విహెచ్పిఎస్ నాయకులు నల్లమోతు కిషోర్ ఎంఆర్పిఎస్ నాయకులు కోండ్రు దాసు మాదిగ తెలుగుదేశం నున్న గ్రామ ఉపాధ్యక్షులు బోకినాల తిరుపతిరావు వివిధ పార్టీలకు చెందిన దళిత నాయకులు పరస చైతన్య తగరం విజయకుమార్ ఉయ్యూరు రాజశేఖర్ మున్నంగి రాజు గద్దం బుల్లిబాబు చిలక అజయ్ మొదలగు వారు పాల్గొన్నారు.


## ఐ.ఎ.ఎ.వి.ఓ.ఆద్వర్యంలో సమాచార హక్కు చట్టం 2005 ఆవిర్భావ దినోత్సవం వేడుక



**గన్నవరం, అక్టోబరు 13 (జర్నలిస్ట్ ఫైల్)**

కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్, మరియు యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్ టి ఐ, సంయుక్త ఆద్వర్యంలో" గన్నవరం లోని విశ్వభారతి సైనిక్ స్కూల్ నవోదయ కోచింగ్ బిల్డింగ్ ఆవరణలోని మన హక్కులకై పోరాడు సాధించు ఉద్యమ సంస్థ కార్యాలయంలో" ఐ.ఎ.ఎ. వి.ఓ. రాష్ట్ర చైర్మన్ సయ్యద్ లాల్ సాహెబ్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో" ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 అమలులోనికి వచ్చి నేటికి 20 సం" పూర్తయి అయిన కాలంలో" సామాన్య ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలలో" పౌర సేవలు పొందడానికి పాలనలో ప్రజలు భాగస్వామ్యం పొంది పాలనలో పారదర్శకత పొందిన అంశమై ఎందరో చట్టము వినియోగించి ఎన్నో విజయాలు సాధించారు అని ప్రతి యొక్కరూ చట్టం పై ఇంకా అవగాహన పొందాలని అన్నారు. యు.ఎఫ్. ఐ.ఆర్.టి.ఐ. రాష్ట్ర అధ్యక్షుడు జంపాన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ చట్టం వినియోగించి సమాచారం సేకరించి అట్టి సమాచా రంతో" లోకాయుక్త, హైకోర్టు ఆశ్రయించి అదికారులో" పాలకులలోని విధినిర్వహణ నిర్లక్ష్యమును అడుకోని సమాన్యులు న్యాయము పొందడానికి చట్టం ఎంతగానో కృషి చేస్తుందని చట్టం పై ప్రజలు పాలకులను అధికారులను ప్రశ్నించిన నాడు సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. పౌర సమాజం ఐక్య వేదిక అధ్యక్షుడు కురగంటి హనుమంతు రావు మాట్లాడుతూ సమాచర హక్కు చట్టం తో పాటు, భారతీయ సంవి ధానం ఆర్టికల్ 170 అమలు అయితే పాలనలో అన్ని సామాజిక వర్గలకు పాలనలో పాలు పంచుకోనే అవకాశం ఉంటుందని, నేటి ప్రభుత్వాలు చట్టలను కేవలం రాజకీయ లబ్ధి కోరకు మాత్రమే వినియోగించు కోంటు న్నారు సామాన్య ప్రజలకు ఇంకా చట్టం అందని ద్రాక్షగానే ఉన్నదని ప్రతి పౌరుడు చట్టాలపై అవగాన పోంది ప్రశ్నించిన నాడు దేశం పురోగతి పొందుతుం దని అన్నారు, ఐ.ఎ.ఎ.వి.ఓ. రాష్ట్ర చైర్మన్ సయ్యద్ లాల్ సాహెబ్ మాట్లాడుతూ భారతీయ చట్టాలు ఏంతో ఉన్నతమైన వని కానీ పాలకు లలో పారదర్శకత లేకపోవడం, అధికారులలో స్వార్థము వలన చట్టాలు నేటికి 75 సం" స్వతంత్ర భారతంలో చట్టలు అమలు కునోచుకోక పోవడం దౌర్భగ్యమని సమాచార హక్కు చట్టం ద్వారా ప్రశ్నించిన నాడు పాల నలో పారదర్శకత వస్తుందని అన్నారు. ఈ కార్యక్ర మం లో" సామాజిక కార్యకర్తలు బేతపూడి జోగేశ్వర రావు, డా" కొత్తపల్లి సత్యం నారాయణ, జే. యస్.డ్యు. యస్. ప్రెసిడెంట్ సి.హెచ్.హేమలత, కోట కేంపు రాజు, ఇటు కల నాగరాజు, రాజులపాటి శ్రీనివాస రావు, అయ్యంకి యశ్వంత్ కుమార్, ప్రేమ్ నరసిం హన్, షేక్. బాషా, పలువురు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# బంజారాలులో ఐక్యమత్యం అవసరం



### ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ప్రెసిడెంట్ కోర్ర జగన్నాథం

### ఘనంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం

### నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**విజయవాడ, అక్టోబరు 13 (జర్నలిస్ట్ ఫైల్)**

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో బందర్ రోడ్ లోని ఎం.వి. వి. కే. భవన్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహెూత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగన్నాధ రావు, జాతీయ కమిటీ నాయకులు పి.ఎల్. రవీందర్ నాయక్ తదితరులు పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్ర రాష్ట్రంలో అన్ని జిల్లాల నుంచి ఎన్నుకోబడ్డ నాయకులు ప్రమాణ స్వీకారం చేశారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ప్రెసిడెంట్ కోర్ర జగన్నాథం మాటాడుతూ బంజారాలులో ఐక్యమత్యం అవసరం అని రాబోయే తరాలకు బంజారా ప్రజలు ఏ ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా ఉండాలంటే మనలో ఐకృత చాలా అవసరమని అన్నారు. జాతీయ కమిటీ నాయకులు పి.యల్ రవీందర్ నాయక్ పాల్గున్నారు. నూతనంగా ఎన్నిక కాబడ్డ స్టేట్ ప్రెసిడెంట్ బానోత్ చక్రి నాయక్, స్టేట్ జనరల్ సెక్రెటరీ జటావత్ రాం బాబు, మాట్లాడుతూ బంజారాలు ఆంధ్రప్రదేశ్లో దాదాపు పదియేను లక్షల జనాభా ఉన్న బంజారాల వాణి,బాని వినిపించేందుకు చట్టసభలలో ఒక్క ఎమ్మెల్యే గాని ఎమ్మెల్సీ గాని కూడా లేరని వాపోయారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఉన్న బంజారాలు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని అనేక తండాలకి రోడ్లు సౌకర్యం లేవని, చాలా తండాలలో త్రాగునీటి సమస్యతో బాధపడుతున్నారని భారతదేశానికి స్వాతంత్రం వచ్చి దాదాపు 78 సంవత్సరాలు అవుతున్నను అనేక తండాలలో సెల్ టవర్స్ సదుపాయం లేకపోవడం బంజారాల పట్ల ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతున్నదని చెప్పడం జరిగినది. కాబట్టి బంజారా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు తోను అలాగే గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లే విధంగా మా నూతన కార్యవర్గం కార్యాచరణ చేసి త్వరలో బంజారా ప్రజల సమస్యలను వారితో చర్చిస్తే చాలావరకు సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కోఆర్డినేటర్స్ బీబీవీ నాయక్ , బద్దే నాయక్ , డాక్టర్ బాలాజీ నాయక్, జటావత్ బాలాజీ నాయక్ , బానోత్ శ్రీనివాస్ నాయక్, భుఖ్య శ్రీనివాస్ నాయక్ లాల్య నాయక్, మరియు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు తదితర బంజారా నాయకులు పాల్గొన్నారు.

# విశిష్ట విద్యా సేవా పురస్కారం పొందిన ఏకత్వా ఉపాధ్యాయులు





**కంచికచర్ల, అక్టోబరు 13 (జర్నలిస్ట్ ఫైల్)**

ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డెమోక్రటిక్ సంఘం ఎన్టీఆర్ జిల్లా నందిగామ విభాగం వారు కంచికచర్ల లోని మిక్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం ఉదయం విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు విశిష్ట విద్యా సేవ పురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమ ంలో భాగంగా వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలోని ఏకత్వ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు దుర్గా, శరణ్య, నాగ భవాని, ప్రసన్న లు ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారాన్ని పొందారు. ఈ సందర్భంగా ఏకత్వ పాఠశాల ఫౌండర్ ఈ సందర్భంగా ఏకత్వ పాఠశాల ఫౌండర్, డైరెక్టర్ డాక్టర్ అమర్నేని మనోజ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సాధారణ విద్యతో పాటు విలువలతో కూడిన విద్యను అందిం చాలని అన్నారు. అలాగే ప్రతి ఒక్క ఉపాధ్యాయిని ఉపాధ్యాయుడు మారుతున్న హోరానికి అనుగుణంగా పుస్తక జ్ఞానంతో పాటు, సాంకేతిక జ్ఞానాన్ని కూడా పెంపొందించుకోవాలని అన్నారు. అనంతరం ముఖ్యఅ తిథిగా హాజరైన నందిగామ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ దేశాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమని, నియోజకవర్గంలో వారానికి ఒకసారి ప్రతి పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు నైతిక విలువల గురించి, సేవా భావం వంటి విలువలను గురించి బోధించటానికి ప్రణాళికను కూడా తయారు చేస్తున్నట్లు తెలిపారు.

# అమ్మాయిల్లో ఎదిగే శక్తిని నూరిపోసే బాధ్యత తల్లిదండ్రులదే

- గుంటూరులో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ పిలుపు



**గుంటూరు, అక్టోబరు 13 (జర్నలిస్ట్ ఫైల్)**

అమ్మాయిల్లో ఆత్మవిశ్వాసం, స్వేచ్ఛ, ఎదిగే శక్తిని నూరిపోసే బాధ్యత తల్లిదండ్రులదేనని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ పిలుపునిచ్చారు. కమ్మజన సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరులో జరిగిన 23వ తల్లిదండ్రుల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అబ్బాయిలతో సమానంగా అమ్మాయిల చదువు, ఉద్యోగ అవకాశాలను ప్రోత్సహించాలన్నారు.

ఆర్థిక అవగాహన ఉండాలని, ఆర్థిక స్వేచ్ఛ కలిగిన అమ్మాయిలు తమ జీవితాన్ని స్వయంగా నిర్ణయించుకునే శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని పొందుతారని రాయపాటి శైలజ చెప్పారు. తల్లిదండ్రుల ఆదర్శాలు, ఆశయాలు నిలబెట్టే ఆడపిల్లనూ వారసురాలిగా సమాజం గుర్తించాలని ఆమె కోరారు. బాలికలకు చదువు అవసరంతో పాటు వారు ఎదిగిన తర్వాత ఆర్థిక స్వేచ్ఛ ఉండాలన్నారు. ఇంటిలో ఆడపిల్లలతో తల్లిదండ్రులు కేటాయించే సమయం పెరగాలని, వారి ఆలోచనలను ఎప్పటికప్పుడు పంచుకున్నప్పుడే మూడో వ్యక్తుల ప్రమేయం తగ్గుతుందనేది అందరూ తెలుసుకోవాలన్నారు. శారీరక, మానసికంగా ధృఢంగా ఉన్నప్పుడే మహిళ అన్నిరంగాలలో ఎదగగలదని చెప్పారు. అమ్మాయిలు ఇళ్ళల్లో చిన్నచిన్న విషయాలకు కాకుండా తమ రక్షణకు, ఎదుగుదలకు మొండితనం చూపడంలో తప్పేమీలేదన్నారు. నేటి సమాజంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఆన్లైన్ పరిచయాల పట్ల బాలికలు స్వయం నియంత్రణతో మెలగాలన్నారు. సోషల్ మీడియా ఎంత అవసరమో అంతే వాడుకోవాలని, శృతిమించితే సమస్యలు వస్తాయని రాయపాటి శైలజ హెచ్చరించారు. బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడే వారి చర్యలకు భయపడి మానసిక వత్తిడికి గురికాకుండా తల్లిదండ్రుల సహకారం కోరాలని ఆమె పిలుపునిచ్చారు. కమ్మజన సేవాసమితి పాలకవర్గం తరఫున రాయపాటి శైలజకు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన్ క్రిష్ణ, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, పారిశ్రామికవేత్తలు నూతక్కి రామకృష్ణ ప్రసాద్, చల్లా రాజేంద్రప్రసాద్, చుక్కపల్లి రమేష్, బౌద్ధ తత్త్వవేత్త డాక్టర్ మల్లెంపాటి సాంబశివరావు, కమ్మజన సేవాసమితి పాలకవర్గ సభ్యులు, వసతి గృహ విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఓట్ చోర్-గద్ది ఛోడ్ సంతకాల సేకరణ కార్యక్రమానికి అపూర్వ స్పందన

**విజయవాడ, అక్టోబరు 13 (జర్నలిస్ట్ ఫైల్)**



విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని వించిపేట పంజా సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ షేక్ బాజీ ఆధ్వర్యంలో 'ఓట్ చోర్ – గద్ది ఛోడ్' నినాదంతో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సంతకాల సేకరణకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది. మహిళలు, వృద్ధులు, యువత, స్టూడెంట్స్, దివ్యాంగులు సైతం ఎంతో ఆసక్తిగా ఈ కార్యక్రమంలో పాల్గొని సంతకాలు చేశారు. ప్రతిపక్షాల సానుభూతి ఓట్లను తీసివేయటం, దొంగ ఓట్లు నమోదు చేయటం వంటి చర్యలను పలువురు ఖండిరచారు. ఓటు అనేది ఈ దేశంలో రాజ్యాంగం కల్పించిన హక్కని, దీనిని కాలరాస్తే సహించేది లేదని ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు హెచ్చరించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం సమన్వయ కర్త షేక్ బాజీ మాట్లాడుతూ, ఓట్లను దొంగిలించి అధికారంలోకి రావటం వంటి అనైతిక చర్యలకు పాల్పడుతున్న NDA ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపునిచ్చారు. మన ఓట్లను కాజేస్తుంటే మనం చూస్తు ఊరుకోవాలా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పరిరక్షనకై ప్రజలు ఉద్యమించాలన్నారు. పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, నరేంద్రమోడీ చేస్తున్న ఓటు దొంగతనం అరాచకాన్ని ప్రపంచం ముందుకు సాక్ష్యధారలతో సహా బయట పెట్టారని చెప్పారు. మోడీ అసలు స్వరూపాన్ని చూసి దేశప్రజలు నిర్ఘాంతపోయారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎన్ డి ఏ కూటమికి ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారన్నారు. దేశంలో జరుగుతున్న ప్రతి ఎన్నికలో మోడీ నేతృత్వ లోని బిజెపి ఇదే విధానంతో గెలుస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మీసాల రాజేశ్వరరావు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్రమోడీ ఓటు దొంగతనాన్ని చూసి, దేశ ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా ఈ దేశ ప్రజలు గెలిపించనున్నారని పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో అధికంగా ఉన్న మైనారిటీ, దళిత, బీసి వర్గాలు ఈ సారి ఎన్నికలో విజ్ఞత ప్రదర్శించి, సెక్యూలర్ పార్టీకి మద్దతునివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎపిసిసి జనరల్ సెక్రటరీ బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ ప్రతిపక్షనేత పిలుపు మేరకు, ఎపిసిసి అధ్యక్షురాలు శ్రీమతి షర్మిలా రెడ్డి సూచనల నుసారం జరుగుతున్న సంతకాల సేకరణ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ద్విగ్విజ యంగా కొనసాగుతున్నదన్నారు. ఓట్ల దొంగతనం ఏ విధంగా మన దేశంలో జరుగుతున్నదో సాక్ష్యాధారాలతో సహా రాహుల్ గాంధీ నిరూపించారన్నారు. ప్రతి ఎన్నికలో ఓట్లను తారుమారు చేస్తున్న బిజెపి గద్దెదిగే రోజు త్వరలోనే రానుందన్నారు. రాజ్యాంగ విలువల్ని, ప్రజస్వా మ్యాన్ని ఖూనీ చేస్తున్న నరేంద్రమోడీని దేశప్రజలు ఛీత్కరిస్తున్నారు. బీహార్లో కూడా లక్షలాది ఓట్లను ఇసి ప్రభుత్వంతో కుమ్మకై గల్లంతు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిసిసి మాజీ సభ్యుడు షేక్ బషీర్, కాంగ్రెస్ పార్టీ 49వ డివిజన్ అధ్యక్షుడు పారా రాజు, వివిధ డివిజన్ల అధ్యక్షులు షేక్ గాలీబ్, సత్యవతి, షేక్ రియాజ్, అజ్మతుల్లా షరీఫ్, జడాకొండ, ఎస్.కె. సుభాని, అమీర్, షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా బెదరింపులకు భయపడం

ప్రతీకార చర్యలకు

వెనుకాడబోం

ట్రంప్‌కు చైనా

తీవ్ర హెచ్చరిక



**బీజింగ్, అక్టోబరు 13 :** అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం తారస్థాయికి చేరింది. చైనా నుంచి వచ్చే అన్ని దిగుమతులపై 100 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. దీనిపై చైనా తీవ్రంగా స్పందించింది. అమెరికా ఏకపక్షంగా ద్వంద్వ ప్రమాణాలకు పాల్పడుతోందని ఆరోపిస్తూ, తాము ప్రతీకార చర్యలకు వెనుకాడబోమని గట్టిగా హెచ్చరించింది.నవంబర్ 1 నుంచి చైనా నుంచి దిగుమతయ్యే అన్నివస్తువులపై ప్రస్తుతం ఉన్న పన్నులకు అదనంగా 100శాతం సుంకం అమల్లోకి వస్తుందనితెలిపారు. అంతేకాకుండా, అమెరికాలో తయారైన కీలకమైన సాఫ్ట్‌వేర్‌ల ఎగుమతులపై కూడా కఠినమైన నియంత్రణలు విధిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. చైనా వాణిజ్యపరంగా అత్యంత దూకుడుగా వ్యవహరి స్తోందని, దానికి తగిన బదులు ఇవ్వాల్సిన సమయం వచ్చిందని ట్రంప్ వ్యాఖ్యానించారు.

ట్రంప్ నిర్ణయంపై చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఆదివారం ఘాటుగా స్పందించింది. అమెరికా చర్యలు తమ దేశ ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలిగిస్తాయని, ఇరుదేశాల మధ్య వాణిజ్య చర్చల వాతావరణాన్ని పూర్తిగా దెబ్బతీస్తాయని పేర్కొంది. మేము యుద్ధాన్ని కోరుకోవడంలేదు, కానీ పోరాడటానికి భయపడం అని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. అమెరికా తన వైఖరిని మార్చుకోకపోతే తమ చట్టబద్ధమైన హక్కులు, ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. దీనిలో భాగంగా అమెరికాకు చెందిన నౌకలపై ప్రత్యేక పోర్టు ఫీజులు విధించనున్నట్లు తెలిపింది. ప్రపంచ టెక్నాలజీ పరిశ్రమకు కీలకమైన రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఎగుమతులను చైనా కఠినతరం చేసింది. దీనికి ప్రతిస్పందనగానే ట్రంప్ ఈ భారీ సుంకాలను ప్రకటించారు. ఈ వాణిజ్య పోరు కారణంగా ఎలక్ట్రానిక్స్,ఎలక్ట్రిక్ వాహనాల వంటి రంగాలు తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. మరో వైపు, కొద్దివారాల్లో దక్షిణ కొరియాలో ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య జరగాల్సిన సమావేశం కూడా ఈ పరిణా మాలతో రద్దయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

## ఇకపై విద్యాసంస్థల్లో ఫీజులూ డిజిటల్ చెల్లింపులే..

### రాష్ట్రాలకు లేఖలు రాస్తున్న కేంద్రం

**న్యూఢిల్లీ, అక్టోబరు 13 :** దేశవ్యాప్తంగా డిజిటల్ లావాదేవీలు విస్తరిస్తున్న నేపథ్యంలో విద్యారంగాన్ని కూడా అదే దిశగా తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో ఫీజుల చెల్లింపులను పూర్తిగా డిజిటల్ విధానంలో స్వీకరించేలా చర్యలు చేపట్టాలని కేంద్ర విద్యాశాఖ తాజాగా రాష్ట్ర ప్రభుత్వాలు, జాతీయ విద్యా సంస్థలను ఆదేశించింది. డిజిటల్ లావాదేవీల విస్తరణ యూపీఐ, నెట్ బ్యాంకింగ్, క్రెడిట్/డెబిట్ కార్డు వంటి డిజిటల్ చెల్లింపు పద్ధతులు ప్రస్తుతం దేశవ్యాప్తంగా విస్తృతంగా ఉపయోగంలో ఉన్నాయి. చిన్న కొనుగోళ్ల నుంచి పెద్ద వ్యాపారాల వరకు డిజిటల్ పేమెంట్ వ్యవస్థ సాధారణమైంది. ఈ నేపథ్యంలో పాఠశాలల్లో కూడా ఫీజులు, అడ్మిషన్ రుసుములు, పరీక్ష ఫీజులు వంటి చెల్లింపులు యూపీఐ ద్వారా స్వీకరించేలా ప్రోత్సాహక చర్యలు తీసుకోవాలని కేంద్ర విద్యాశాఖ సూచించింది. ఎన్‌సీఈఆర్‌టీ, సీబీఎస్ఈ, కేవీఎస్, ఎన్‌వీఎస్‌లకు ఆదేశాలు జారీ అయ్యాయి. రాష్ట్ర పాఠశాలలకే కాకుండా, కేంద్రానికి చెందిన జాతీయ విద్యా సంస్థలకు కూడా ఇదే సూచనలు వర్తిస్తాయని విద్యాశాఖ స్పష్టం చేసింది. జాతీయ విద్యా పరిశోధన మండలి, సీబీఎస్ఈ, కేంద్రీయ విద్యాలయ సంఘటన్, నవోదయ విద్యాలయ సమితిలకు లేఖలు పంపి, తమ పరిధిలోని పాఠశాలల్లో డిజిటల్ చెల్లింపు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. నగదు నుంచి డిజిటల్ వైపు పారదర్శకత, సౌలభ్య అని ఈ నిర్ణయం వల్ల తల్లిదండ్రులు ఇంటి నుంచే సులభంగా ఫీజులు చెల్లించగలరని, పాఠశాలల వద్ద క్యూలు తగ్గుతాయని విద్యాశాఖ తెలిపింది. అదనంగా, ప్రతి లావాదేవీకి డిజిటల్ రసీదు లభించడం వల్ల పారదర్శకత పెరుగుతుందని, అకౌంటింగ్ వ్యవస్థ మరింత సులభతరం అవుతుందని పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "డిజిటల్ భారత్" కార్యక్రమంలో విద్యా రంగం కీలక పాత్ర పోషించగలదని అధికారులు పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచే విద్యార్థులు, తల్లిదండ్రులు డిజిటల్ లావాదేవీలకు అలవాటు పడడం వల్ల ఆర్థిక అక్షరాస్యత పెరిగే అవకాశం ఉందన్నారు. విద్యా సంస్థల్లో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ ప్రవేశపెట్టడం ద్వారా ఆర్థిక నిర్వహణ మరింత సమర్థవంతంగా మారనుందని, నగదు ఆధారిత వ్యవస్థలలో ఉండేఅస్పష్టతలు తగ్గుతాయని విద్యాశాఖ విశ్వాసం వ్యక్తంచేసింది. డిజిటల్ పద్ధతుల్లో ఫీజుల చెల్లింపులు అమలులోకి రావడం ద్వారా విద్యా రంగం ఆధునీకరణ దిశగా మరో కీలక మైలురాయిని చేరుకున్నట్లు భావిస్తున్నారు.

## పడిపోతున్న జననాల రేటు..

### వరుసగా మూడోసారి తగ్గిన జననాల నమోదు



**న్యూఢిల్లీ, అక్టోబరు 13 :** దేశంలో జననాల నమోదు గణనీయంగా తగ్గుముఖం పడుతోంది. 2022 సంవత్సరంతో పోలిస్తే 2023లో రెండు లక్షలకు పైగా జననాలు తక్కువగా నమోదయ్యాయి. గత ఐదేళ్ల కాలంలో జననాల నమోదు తగ్గడం ఇది మూడోసారి కావడం గమనార్హం. ఇదే సమయంలో మరణాల నమోదులో స్వల్ప పెరుగుదల కనిపించింది. కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలోని రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్‌జీఐ) విడుదల చేసిన సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (సీఆర్ఎస్) 2023 నివేదికలో వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఈ నివేదిక ప్రకారం 2023లో దేశవ్యాప్తంగా 2.52 కోట్ల జననాలు నమోదయ్యాయి. ఇది 2022లో నమోదైన జననాలతో పోలిస్తే 2,32,094 (0.9 శాతం) తక్కువ. దేశంలో సంతానోత్పత్తి రేటు తగ్గుతోందనడానికి ఇది ఒక సంకేతంగా నిపుణులు భావిస్తున్నారు. మరో వైపు, 2023 లో మొత్తం 87 లక్షల మరణాలు నమోదయ్యాయి. 2022తో పోలిస్తే ఇది కేవలం 9,749 (0.1 శాతం) ఎక్కువ కావడంతో, మరణాల సంఖ్య దాదాపు స్థిరంగా ఉన్నట్లేనని నివేదిక స్పష్టం చేసింది. ఈ నివేదికలో మరికొన్ని ఆందోళనకరమైన అంశాలు కూడా ఉన్నాయి. దేశంలో ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో జరిగే ప్రసవాల శాతం క్రమంగా తగ్గుతోంది. 2022లో ఇది 75.5 శాతంగా ఉండగా, 2023 నాటికి 74.7 శాతానికి పడిపోయింది. కరోనా మహమ్మారికి ముందు ఇది 80 శాతానికి పైగా ఉండేది. అలాగే, సరైన సమయంలో వైద్య సహాయం అందక ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య కూడా పెరుగుతోంది. 2022లో ఇలాంటి మరణాలు 50.7 శాతంగా నమోదు కాగా, 2023లో ఆ సంఖ్య 53.4 శాతానికి పెరిగింది. కరోనాకు ముందు ఈ తరహా మరణాలు 40 శాతం లోపే ఉండటం గమనార్హం. ఈ గణాంకాలు దేశ ఆరోగ్య వ్యవస్థ పనితీరుపై కొత్త చర్చకు దారితీస్తున్నాయి.

## రాత్రివేళల్లో బాలికలను బయటికి వెళ్లనీయొద్దు

విద్యార్థినుల భద్రత ఆయా

వైద్యకళాశాలలదే

అయినా చర్యలుచేపట్టాం,

ముగ్గురిని అరెస్టు చేసాం...

మరింతగా దర్యాప్తు జరుగుతోంది:

సిఎం మమతా బెనర్జీ



**కోల్‌కత్తా, అక్టోబరు 13 :** పశ్చిమ బెంగాల్‌లో మెడికల్ కాలేజీ విద్యార్థినిపై సామూహిక లైంగిక దాడి జరిగిన ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మౌనం వీడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలను రాత్రివేళల్లో బయటకు వెళ్లనివ్వకూడదని వ్యాఖ్యానించారు. మెడికల్ కాలేజీ విద్యార్థిని భద్రతను నిర్ధారించడంపై ప్రైవేట్ మెడికల్ కాలేజీ బాధ్యత అని ఇందులోకి ప్రభుత్వాన్ని లాగడం అన్యాయమన్నారు. ముఖ్యంగా రాత్రిపూట ఆడపిల్లను బయటకు రావడానికి అనుమతించకూడదని వారు కూడా తమను తాము రక్షించుకోవాలన్నారు. గ్యాంగ్‌రేప్ ఘటనను 'షాకింగ్' అని పేర్కొన్నారు. ఇది ఒక దిగ్భ్రాంతికరమైన సంఘటన ఈ ఘటనలో ముగ్గురు నిందితులను అరెస్టు చేశారని.. పోలీసులు మరికొందరి కోసం గాలిస్తున్నారని ఎవరినీ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. దాదాపు ఒక నెల కిందట ఒడిశాలోని పూరి బీచ్‌లో ఒక విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగిన సంఘటనను ప్రస్తావించారు. ఒడిశా ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకుంటోంది ఆమె ప్రశ్నించారు. అక్టోబర్ 10న పశ్చిమ బర్ధ మాన్ జిల్లా దుర్గాపూర్‌లో ఓ ప్రైవేట్ మెడికల్ కాలేజీ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగింది. విద్యార్థిని మెడికల్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఆ రోజు రాత్రి 8 గంటల ప్రాంతంలో అదే కళాశాలకు చెందిన ఒక విద్యార్థి తన స్నేహితులతో కలిసి విద్యార్థినిని నిర్జన ప్రదేశానికి రప్పించి ఆ తర్వాత ఫోన్, డబ్బులు లాక్కోవడంతోపాటు లైంగిక దాడికి పాల్పడినట్లుగా పోలీసులు పేర్కొన్నారు. విద్యార్థిని తన కుమార్తెకు బెంగాల్‌లో భద్రత లేదని, తిరిగి ఇంటికి తీసుకువెళ్తామని.. ఆమెను ఇక్కడ ఏ క్షణం లోనైనా చంపే ప్రమాదం ఉందం టూ అనుమానం వ్యక్తం చేశారు. తమ కూతురిని తిరిగి ఒడిశాకు తీసుకెళ్తామని తమకు నమ్మకం పోయిందని పేర్కొన్నారు. ఆమె బెంగాల్‌లో ఉండడం తమకు ఏమాత్రం ఇష్టం లేదని ఆమె ఒడిశాలో తన చదువును కొనసా గిస్తుందని బాధితురాలి తండ్రి మీడియాకు తెలిపారు. ఒడిశా నుంచి దుర్గాపూర్‌కు చేరుకున్న మహిళ తల్లిదండ్రులు న్యూ టౌన్‌షిప్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

తన కూతురు ఆరోగ్యం ఏమాత్రం బాగా లేదని నడవనలేని పరిస్థితుల్లో ఉందని వాపోయారు. లైంగిక దాడి వ్యవహారంలో పోలీసులు ఎస్‌కే రిజాయ్ ఉద్దీన్,ఎస్‌కే ఫిర్దౌస్, అప్పు అనే ముగ్గురిని అరెస్టు చేశారు. ఈ ఘటనలో ప్రమేయం ఉన్న మరో అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నారు. మొబైల్ టవర్ డంపింగ్ పద్ధతిలో ముగ్గురు నిందితులను గుర్తించారు. ఈ ఘటనలో మరికొందరి హస్తం ఉందని భావిస్తున్నారు. కేసు దర్యాప్తు కొనసాగు తుందని పేర్కొన్నారు. బాధితురాలు ఫ్రెండ్ పాత్రపై సైతం పోలీసులు విచారించనున్నారు. గతేడాది ఆర్‌జీ ఖర్ ఆసుపత్రిలో జరిగిన ఘటన మరువక ముందో మరోసారి వైద్య విద్యార్థినిపై లైంగిక దాడి జరుగడంపై బీజేపీ నాయకురాలు సుకాంత మంజుందార్ తీవ్రంగా విమర్శించారు. పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతల పూర్తి వతనానికి ముఖ్యమంత్రిదే బాధ్యత అని ఈ విషయంలో ఆమె తప్పించుకోలేరన్నారు. ఆశ్చర్యకరంగా ముఖ్యమంత్రి ప్రైవేటు వైద్య కళాశాలపై నిందలు మోపుతుందని విమర్శించారు.



## రెండో పెళ్లికి అంగీకరించలేదని భార్యకు నిప్పంటించిన భర్త

**పాట్నా, అక్టోబరు 13 :** ప్రియురాలితో పెళ్లికి నో చెప్పిందని తన రెండో భార్యకు భర్త నిప్పంటించాడు. ఈ దారుణ ఘటన బీహార్‌లోని నలంద జిల్లాలో వెలుగు చూసింది. వికాస్ కుమార్ ఐదేండ్ల క్రితం సునీత దేవి(25)ని వివాహం చేసుకున్నాడు. అతనికి అప్పటికే పెళ్లి అయినట్లు సునీతను వివాహమాడిన తర్వాత ఆమె తల్లిదండ్రులకు తెలిసింది. మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండానే సునీతను పెళ్లాడినట్లు తెలిసింది. దీంతో సునీత తల్లిదండ్రులు వికాస్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తానికి అతని కుటుంబ సభ్యులు నచ్చజెప్పడంతో సునీత తల్లిదండ్రులు శాంతించారు. కొన్నాళ్లకు సునీత, వికాస్ దంపతులకు ఇద్దరు పిల్లలు జన్మించారు. కానీ పుట్టిన వెంటనే ఆ పిల్లలిద్దరూ చనిపోయారు. ఇక అప్పట్నుంచి కుమార్ సునీతను వేధింపులకు గురి చేస్తున్నాడు. తాను తన ప్రియురాలిని పెళ్లి చేసుకుంటానని, అంగీకరించాలని భార్యను వేధిస్తున్నాడు. ఇందుకు సునీత ఒప్పుకోలేదు. ఈ క్రమంలో ఆమెపై పగ పెంచుకున్న భర్త చంపాలని నిర్ణయించుకున్నాడు. ఆమెను ఓ గదిలో బంధించి పెట్రోల్ పోశాడు. ఆ తర్వాత సిలిండర్‌ను లీక్ చేసి నిప్పంటించాడు. పెట్రోల్ పోసి గదిని మూసిన వెంటనే సునీత తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి వికాస్ దారుణాలను వివరించి, తనకు నిప్పంటిస్తున్నట్లు తెలిపింది. అప్రమత్తమైన తల్లిదండ్రులు వికాస్ ఇంటికి చేరుకునేలోగా ఆమె ప్రాణాలు కోల్పోయింది. దహన సంస్కారాలు కూడా చేసే పనిలో వికాస్ కుటుంబ సభ్యులు నిమగ్నమయ్యారు. అయితే సునీత కుటుంబ సభ్యులను చూసి వికాస్‌తో పాటు అతని కుటుంబ సభ్యులు పరారీ అయ్యారు. మృతురాలి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫోరెన్సిక్ బృందాలు నమూనాలను సేకరించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నిందితుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## కోడ్ ఉల్లంఘించారని ప్రశాంత్‌కిశోర్‌పై కేసు



**పాట్నా, అక్టోబరు 13 :** ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారనే ఆరోపణపై జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్‌పై వైశాలి జిల్లాలోని రఘోపూర్‌లో కేసు నమో దైంది. రఘోపూర్ ప్రాంతంలో ప్రశాంత్ కిషోర్ శనివారం ఎన్నికల ప్రచారం ప్రారంభించిన అనంతరం ఆయనపై స్థానిక సబ్‌డివిజినల్ అధికారి ఈ ఫిర్యాదు నమోదు చేశారు. ఆర్జేడీ నేత తేజస్వియాదవ్‌కు గట్టి పట్టున్న రఘోపూర్ నుంచి ప్రశాంత్ కిశోర్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు.

## 58 మంది పాకిస్థాన్ సైనికులు హతం.. 25 ఆర్మీ స్థావరాలు స్వాధీనం : అఫ్ఘానిస్థాన్



**కాబూల్, అక్టోబరు 13 :** అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్ సరిహద్దుల్లో ఇరుదేశాల బలగాల మధ్య తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాము 58 మంది పాకిస్థానీ సైనికులను మట్టుబెట్టామని అఫ్ఘానిస్థాన్ ప్రకటించింది. ఇస్లామాబాద్ పదేపదే తమ సరిహద్దుల ఉల్లంఘనలకు పాల్పడిన నేపథ్యంలో ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. అదే విధంగా.. ఐసిస్ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించొద్దని పాకిస్థాన్‌ను హెచ్చరించింది. దేశ రాజధాని కాబూల్‌తోపాటు ఓ మార్కెట్‌పై పాకిస్థాన్ బాంబు దాడులు చేసిందని అఫ్ఘానిస్థాన్ ఇటీవల ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే పాక్ దళాలే లక్ష్యంగా ప్రతీకార దాడులు చేపట్టినట్లు సమాచారం. తమ సేనలు పొరుగు దేశానికి చెందిన 25 ఆర్మీ పోస్టులను స్వాధీనం చేసుకున్నాయని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ వెల్లడించారు. 58 మంది పాక్ సైనికులు మృతి చెందారని, మరో 30 మంది గాయపడ్డారని చెప్పారు.

ఇటీవల అఫ్ఘానిస్థాన్ రాజధాని కాబూల్‌లో భారీ పేలుళ్లు చోటుచేసుకున్నాయి. తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టిటిపి) చీఫ్ నూర్ వారి మెహసూద్ స్థావరం లక్ష్యంగా పాక్ యుద్ధ విమానాలు దాడి చేసినట్లు పాక్ రక్షణ విశ్లేషణ సంస్థలు కథనాలు వెలువరించాయి. అయితే, ఈ దాడులపై ఇస్లామాబాద్ ఎటువంటి ప్రకటన చేయలేదు. అఫ్ఘానిస్థాన్ విదేశాంగమంత్రి ఆమిర్ ఖాన్ ముత్తాఖీ భారత పర్యటనలో ఉన్న సమయంలో ఈ దాడులు జరగడం గమనార్హం.

## ఎన్‌డిఏలో కుదిరిన సీట్ల సర్దుబాటు

జెడియు వర్కింగ్

ప్రెసిడెంట్ ప్రకటన

బిజెపి 101, జెడియు 101,

ఎల్‌జెపి 29, ఆర్‌ఎల్‌ఎం 6,

హెచ్‌ఎఎం 6



**న్యూఢిల్లీ, అక్టోబరు 13 :** బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎన్‌డిఎ కూటమిలో సీట్ల సర్దుబాటు కుదిరింది. 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీలో బిజెపి, జెడియులు సరిసమానంగా చెరో 101 స్థానాల్లో పోటీ చేయనున్నాయి. లోక్ జనశక్తి పార్టీ (రాంవిలాస్) 29, రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్‌ఎల్‌ఎం) 6, హిందుస్థానీ అవామ్ పార్టీ (హెచ్‌ఎఎం-ఎస్) 6 సీట్లు దక్కాయి. "సీట్ల సర్దుబాటు సామరస్యంగా జరిగింది, ఎన్‌డిఎలోని అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆనందంగా స్వాగతించారని పేర్కొంటూ ఈ మేరకు జెడియు వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్‌కుమార్ ఝా ఎక్స్ వేదికగా ప్రకటించారు. భారీ మెజారిటీతో నితీష్‌కుమార్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయడానికి ఐక్యంగా ఉన్నారని సంజయ్ తన పోస్ట్‌లో రాశారు.

2020 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 115 సీట్లలో జెడియు, 110 స్థానాల్లో పోటీ చేసిన బిజెపి ఈసారి ఆ సంఖ్యను తగ్గించుకున్నాయి. ఆ మేరకు కూటమి భాగస్వామ్య పార్టీలకు సీట్లను కేటాయించాయి. నాడు ఎన్‌డిఎ కూటమి తరఫున వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ (విఐపి) 11 సీట్లలో పోటీ చేసింది. తాజా విఐపి మహాఘట్ బంధన్ కూటమిలో చేరింది. ఈ నేపథ్యంలోనే ఎన్‌డిఎ కూటమిలోని బిజెపి-జెడియులు తమ సీట్లను త్యాగం చేసి భాగస్వామ్య పార్టీలకు ప్రధానంగా చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని ఎల్‌జెపికి 29 సీట్లు కేటాయించింది. గత ఎన్నికల్లో నితీష్‌తో విభేదించి, 135 స్థానాల్లో ఒంటరిగా బరిలోకి దిగిన విషయం తెలిసిందే. తాజా ఎన్నికల్లో ఎన్‌డిఎ తరఫున ఎల్‌జెపి 29 స్థానాల్లో పోటీ చేయనుంది.

ఇక ఆర్‌జెడి, కాంగ్రెస్ నేతృత్వంలోని మహాఘట్ బంధన్ కూటమి సీట్ల సర్దుబాటుకు సంబంధించి చర్చలు కొనసాగుతున్నాయి, నేడో రేపో అధికారికంగా ప్రకటన చేసే అవకాశముందని ఆర్‌జెడి నేతలు చెబుతున్నారు. ఇప్పటికే తొలి దశ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ వెలువడగా, సోమవారం రెండో దశ నోటిఫికేషన్ రానుంది.

నవంబర్ 6, 11 తేదీల్లో రెండు విడతలుగా పోలింగ్ జరుగనుంది.

## ప్రధాని మోడీకి ట్రంప్ ఫోన్



ఈజిప్టు అధ్యక్షుడు అబ్దేల్ ఫత్తా అల్‌సిసి కూడా

గాజా శాంతి ఒప్పందానికి రావాలంటూ ఆహ్వానం

భారత్ తరఫున విదేశాంగ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ హాజరు

**న్యూఢిల్లీ, అక్టోబరు 13 :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫోన్ చేశాడు. సోమవారంనాడు ఈజిప్టులో జరుగనున్న గాజా శాంతి ఒప్పందం కార్యక్రమానికి రావాలంటూ ఆహ్వానించారు. ట్రంప్‌తోపాటు ఈజిప్టు అధ్యక్షుడు అబ్దేల్ ఫత్తా అల్‌సిసి కూడా మోడీకి ఫోన్ చేసి ఆహ్వానించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. భారత్ తరఫున ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి బదులుగా, కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ హాజరుకానున్నారు. ఈజిప్టు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం మధ్యాహ్నం షర్మ్ ఎల్ షేక్‌లో గాజా శాంతి ఒప్పందం జరగనుంది. గాజా యుద్ధాన్ని ముగించి, శాంతి, స్థిరత్వాన్ని నెలకొల్పడమే లక్ష్యంగా ఈ శిఖరాగ్ర సమావేశం జరగనుంది.

ఈజిప్టు అధ్యక్షుడు అబ్దేల్ ఫతా అల్‌సిసి, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అధ్యక్షతన జరగనున్న ఈ కార్యక్రమంలో ప్రపంచ దేశాల నేతలు కూడా పాల్గొననున్నారు. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ సహా 20కి పైగా దేశాల నాయకులు హాజరయ్యే అవకాశం ఉందని సమాచారం. అయితే ఇందులో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ పాల్గొంటారా? లేదా? అనేది ఇంకా తెలియరాలేదు.

## లక్నోలో బాలికపై సామూహిక లైంగికదాడి

**లక్నో, అక్టోబరు 13 :** ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో దారుణ ఘటన చోటుచేసుకుంది. 16 ఏళ్ల బాలికపై ఐదుగురు దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో పోలీసులు వేగంగా స్పందించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. ఒకరిని ఎన్‌కౌంటర్ చేసి మరీ అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలు శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో తన సోదరి ఇంటికి వెళ్లేందుకు ఒక పరిచయస్తుడితో కలిసి మోటార్‌సైకిల్‌పై బయలుదేరింది. మార్గమధ్యలో బంత్రా ప్రాంతంలోని ఓ పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న మామిడి తోట వద్ద వారు ఆగారు. అదే సమయంలో అక్కడికి చేరుకున్న ఐదుగురు వ్యక్తులు, బాలికతో ఉన్న వ్యక్తిని చితకబాది, ఆమెపై అత్యాచారానికి ఒడిగట్టారు. ఈ ఘటనపై బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుల కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. ఈ క్రమంలో గత రాత్రి హరౌనీ రైల్వే స్టేషన్ సమీపంలో తనిఖీలు చేస్తుండగా, బైక్‌పై వస్తున్న ఇద్దరు అనుమానితులను ఆపేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఈ క్రమంలో వారు పోలీసులపై కాల్పులు జరిపారు. ఆత్మరక్షణ కోసం పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో ఒక నిందితుడి కాలికి బుల్లెట్ తగిలింది. గాయపడిన నిందితుడిని లలిత్ కశ్యప్‌గా గుర్తించామని, అతడిని ఆసుపత్రికి తరలించామని డీసీపీ నిపుణ్ అగర్వాల్ తెలిపారు.

## హిందూమైనార్టీలపై దాడులు అంతా ఫేక్ న్యూస్: మహ్మద్ యూనస్



**ఢాకా, అక్టోబరు 13 :** బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై హింస జరుగుతోందంటూ వస్తున్న వార్తలను ఆ దేశ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ తీవ్రంగా ఖండించారు. ఇదంతా భారత్ నుంచి ఉద్దేశపూర్వకంగా వ్యాప్తి చేస్తున్న ఫేక్ న్యూస్ అని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. గత వారం అమెరికన్ జర్నలిస్ట్ మెహదీ హసన్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆయన ఈవ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం భారత్‌లో ఫేక్ న్యూస్ ఒక ప్రత్యేకతగా మారిపోయింది. అక్కడి నుంచి తప్పుడు వార్తలు వెల్లువెత్తుతున్నాయని యూనస్ ఆరోపించారు. దేశంలో జరుగుతున్న కొన్ని సంఘటనలను మతపరమైనవిగా చిత్రీకరిస్తున్నారని, అవి కేవలం భూవివాదాలు వంటి స్థానిక సమస్యల కారణంగా పొరుగువారి మధ్య జరిగే సాధారణ గొడవలు మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో భారత్ నిరంతరం ఒత్తిడి తెస్తున్నందున తమ ప్రభుత్వం చాలా అప్రమత్తంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

## సంక్షిప్తంగా..

### బిఎస్‌ఎఫ్ ఎయిర్‌వింగ్‌లోకి మహిళ



**న్యూఢిల్లీ, అక్టోబరు 13 :** భారత సైన్యంలోకి మహిళల ప్రవేశం ఇటీవలే ప్రారంభమైంది. అందులో భాగంగానే సరిహద్దు భద్రతా దళం (బిఎస్‌ఎఫ్) వైమానిక విభాగంలోకి తొలిసారిగా మహిళా ఫ్లైట్ ఇంజినీర్ ప్రవేశించింది. బిఎస్‌ఎఫ్ 50ఏళ్ల చరిత్రలో మహిళ బిఎస్‌ఎఫ్‌లోకి అడుగుపెట్టడం ఇదే తొలిసారి. ఇన్‌స్పెక్టర్‌గా భావన చౌదరితోపాటు మరో నలుగురు సహోద్యోగులు (పురుషులు) ఇటీవల బిఎస్‌ఎఫ్ డైరెక్టర్ జనరల్ దల్జీత్ సింగ్ చౌదరి నుంచి నియామక పత్రాలు అందుకున్నారు. 1969 నుంచి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో బిఎస్‌ఎఫ్ వైమానిక కార్యకలాపాలు నిర్వహిస్తోంది. అంతేగాక సాయుధ బలగాలు, ఎన్ ఎస్‌జి, ఎన్‌డిఆర్‌ఎఫ్ తదితర ప్రత్యేక దళాలకు సంబంధించిన కార్యనిర్వాహక అంశాలను బిఎస్‌ఎఫ్ పర్యవేక్షిస్తోంది. అందులో భాగంగానే వైమానిక విభాగంలోకి ఓ మహిళా అధికారితోపాటు నలుగురిని నియమించినట్లు బిఎస్‌ఎఫ్ డిజి దల్జీత్ సింగ్ చౌదరి తెలిపారు.

### 20 బంగారం బిస్కెట్లు సీజ్



**కోల్‌కతా, అక్టోబరు 13 :** భారత్- బంగ్లాదేశ్ సరిహద్దులో అక్రమంగా రవాణా చేస్తున్న 20 బంగారం బిస్కెట్లను సరిహద్దు భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ అంతర్జాయ మార్కెట్‌లో రూ.2.82 కోట్ల మేర ఉంటుందని బిఎస్‌ఎఫ్ అధికారులు తెలిపారు. పశ్చిమబెంగాల్‌లోని నదియా జిల్లాలో ఈఘటన చోటుచేసుకుంది. బంగ్లాదేశ్ నుంచి 2332.66 గ్రాముల బరువుగల 20 బంగారం బిస్కెట్లను ఓ ప్లాస్టిక్ కవర్‌లో తీసుకొస్తుండగా, పక్కా సమాచారంతో తనిఖీలు చేపట్టి, పట్టుకున్నట్లు బిఎస్‌ఎఫ్ సౌత్ బెంగాల్ అధికారులు వెల్లడించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని స్థానిక పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

### ఆపరేషన్ బ్లూస్టార్ సరైన నిర్ణయం కాదు: చిదంబరం



**న్యూఢిల్లీ, అక్టోబరు 13 :** స్వర్ణదేవాలయం నుంచి ఉగ్రవాదులను ఏరివేసేందుకు చేపట్టిన ఆపరేషన్ బ్లూస్టార్ సరైన మార్గంకాదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి పీ చిదంబరం అన్నారు.ఆ ఆపరేషన్ కారణంగా అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ తన ప్రాణాలనే కోల్పో వాల్సి వచ్చిందని ఆయన గుర్తుచేశారు. ఆపరే షన్ బ్లూస్టార్ సరైన మార్గం కాదని, ఆ విష యాన్ని తాను అంగీకరిస్తానని చిదంబరం వ్యాఖ్యానించారు. ఆ పొరపాటు ఇందిరాగాంధీ ప్రాణాలనే తీసిందన్నారు. అయితే ఆపరేషన్ బ్లూ స్టార్ అనేది అందరూ కలిసి తీసుకున్న సమష్టి నిర్ణయమని ఆయన చెప్పారు. ఇండియన్ ఆర్మీ,ఇంటెలిజెన్స్, పోలీసులు, సివిల్ డిఫెన్స్ కలిసికట్టుగా తీసుకున్న నిర్ణయమని, ఈ విషయంలో కేవలం ఇందిరా గాంధీని మాత్రమే నిందించడం కరెక్టుకాదన్నారు. హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రం కౌసాలీలోని కుశ్వంత్ సింగ్ లిటరరీ ఫెస్ట్‌లో అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన చిదంబరం ఈ వ్యాఖ్యలు చేశారు.

### అమెరికాలో మళ్లీ కాల్పులు: 8 మంది దుర్మరణం

**వాషింగ్టన్, అక్టోబరు 13 :** అమెరికాలో మిసిసిపిలోని ఓ హైస్కూల్‌లో ఫుట్‌బాల్ హోంకమింగ్ వేడుకల్లో జరిగిన మూడుచోట్ల వేర్వేరుగా కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో 8మంది ప్రాణాలు కోల్పోగా, 18మందికి పైగా గాయపడ్డారు. అర్ధరాత్రి సమయంలో లేలాండ్‌లో అత్యంత పాశవికంగా దుండగులు కాల్పులకు పాల్పడ్డారని, ఈ ఘటనలో ఎనిమిది మంది మరణించారని పశ్చిమ మిసిసిపిలోని వాషింగ్టన్ కౌంటీ మేయర్ జాన్‌లీ తెలిపారు. 18 మందికి పైగా గాయపడ్డారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉందన్నారు.

### అమెరికాను వీడనున్న 'నోబెల్' దంపతులు



**వాషింగ్టన్, అక్టోబరు 13 :** ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన దంపతులు ఎస్తర్ డుఫ్లో, అభిజిత్ బెనర్జీలు అమెరికాను వీడనున్నారు. స్విట్జర్లాండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ జూరిచ్‌లో ఏర్పాటు చేయనున్న కొత్త ఆర్థిక శాస్త్ర విభాగానికి నేతృత్వం వహించను న్నా రు. ఈ మేరకు యూని వర్సిటీ ఆఫ్ జ్యూరిచ్ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం డుఫ్లో, అభిజిత్ బెనర్జీలు ఎమ్ఐటీలో ఉన్నారు. వచ్చే ఏడాది జులైలో ప్రొఫెసర్లుగా యూనివర్సిటీ ఆఫ్ జ్యూరిచ్‌లో చేరతారు.

## కలిసి కట్టుగా మద్యం మాఫియా నడుపుతున్న వైసిపి, టిడిపిలు



- అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ పెద్దిరెడ్డికి మేలు చేస్తున్న చంద్రబాబు
- బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఆగ్రహం

మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):ఆంధ్రప్రదేశ్ లో వై.సి.పి, టి.డి.పి కలిసికట్టుగా మద్యం మాఫియాను నడుపుతున్నాయని బి.సి.వై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఆరోపించారు. సోమవారం ఆయన మంగళగిరిలోని బిసివై పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం గురించి మాట్లాడాలంటే అభివృద్ధి, సంక్షేమం గురించి చర్చిస్తారని, కానీ ఎ.పి గురించి మాత్రం వెళ్లినా నకిలీ మద్యం, మద్యం కుంభకోణాల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం నకిలీ మద్యం ద్వారా ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటోందన్నారు. చంద్రబాబు నాయుడు రెండు రోజుల క్రితం శాంతి భద్రతలు, నకిలీ మద్యం గురించి మాట్లాడారన్నారు. చంద్రబాబు మాటలు విన్న ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు మాటలకు, చేతలకు సంబంధం లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక డ్రగ్స్ అరికట్టామని చెబుతున్న చంద్రబాబు... ఎన్నికల ముందు విశాఖలో డ్రగ్స్ కంటైనర్ పట్టుబడిందని నానా హంగామా చేశారని చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆ కంటైనర్ ఏమైందో కనీసం పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా దొరుకుతోందని, ఆయుర్వేదం చాక్లెట్ల రూపంలో అమ్ముతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు.

**ఐక్యరాజ్య సమితి ఎంపిల బృందంలో మిథున్ రెడ్డి... చంద్రబాబు సహకారం**

ఐక్యరాజ్య సమితికి వెళ్లే ఎంపిల బృందంతో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని పంపడం వెనుక చంద్రబాబు సహకారం ఉందని రామచంద్రయాదవ్ విమర్శించారు. ఓ లిక్కర్ స్కామ్ లో అరెస్టయి జైలుకు వెళ్లి వచ్చిన వ్యక్తిని ఐక్యరాజ్యసమితికి వెళ్లేందుకు ఎలా అనుమతిస్తారన్నారు. కేంద్రంలో కీలకంగా ఉన్న చంద్రబాబే మిథున్ రెడ్డిని పంపడంలో కీలకపాత్ర పోషించారన్నారు. నిజంగా చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే మిథున్ రెడ్డి యుఎన్ కు వెళ్లకుండా ఆపాలని సవాల్ విసిరారు. మిథున్ రెడ్డిని తప్పని సరి పరిస్థితిల్లో అరెస్ట్ చేయాల్సి వచ్చిందని, లేకపోతే ఆ అరెస్ట్ కూడా జరిగేది కాదన్నారు. అరెస్ట్ చేసినందుకు ప్రతిఫలంగా మిథున్ రెడ్డిని ఎంపీల బృదంతో కలిపి ఐక్యరాజ్యసమితికి పంపడానికి చంద్రబాబు సహకరించారని దుయ్యబట్టారు.

**పెద్దిరెడ్డితో చంద్రబాబుకు రహస్య మిత్రత్వం**

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో చంద్రబాబు నాయుడికి రహస్య మిత్రత్వం ఉందని రామచంద్రయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ఏదో ఒక రూపంలో తన మిత్రుడు పెద్దిరెడ్డికి మేలు చేస్తూనే ఉంటాడన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక భూ కబ్జాలు, మదనపల్లి ఫైల్స్ ఇలాంటి ఎన్నో ఆరోపణలు వచ్చినా పెద్దిరెడ్డి పై కేసు నమోదు చేయలేదన్నారు. మిథున్ రెడ్డిని కూడా అరెస్ట్ చేసే ఆలోచన లేదని, పార్టీ నుంచి ఒత్తిడి పెరగడంతోనే అరెస్ట్ చేశారన్నారు. పెద్దిరెడ్డి అధికారంలో ఉన్నప్పుడు చేసిన అవినీతి, అరాచకాలపై చర్యలు తీసుకోకపోవడానికి కారణం అదేనన్నారు. పెద్దిరెడ్డి, చంద్రబాబు ఇద్దరూ రహస్య స్నేహితులని ఎద్దేవా చేశారు.

**బిసిల రక్షణ చట్టం తేవాలి**

బి.సి లకు రక్షణ చట్టం కల్పిస్తామని చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా ఇప్పటి వరకు ఎందుకు చట్టం తీసుకురాలేదని ప్రశ్నించారు. బిసిలకు 44 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని 1983లో ఎన్టీ రామారావు ఏర్పాటు చేసిన మురళీధరన్ కమిషన్ ఇచ్చిన నివేదికను ఎందుకు బయట పెట్టడం లేదన్నారు. బిసిలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారే తప్ప బిసిలకు టిడిపితో ఒరిగిందేమీ లేదన్నారు. చంద్రబాబుకు బిసి పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిసి రక్షణ చట్టం తీసుకురావాలని సవాల్ విసిరారు. కూటమి అధికారంలోకి వచ్చాక ప్రతి రోజూ ఏదో ఒక చోట బిసిలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**చాగంటి వారితో టిడిపి ఎమ్మెల్యేలు, మంత్రులకు నైతిక విలువలు నేర్పించండి**

టిడిపి ఎమ్మెల్యేలు, మంత్రులకు నైతిక విలువలను చాగంటి వారి తో నేర్పించాలని రామచంద్రయాదవ్ సూచించారు. కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు నైతిక విలువలను మరిచి ప్రవర్తిస్తున్నారని వారికి చాగంటి వారి చేత నైతిక విలువల పాఠాలు చెప్పించాలన్నారు.

## దేశీయ ఉత్పత్తులనే వినియోగించాలి

- దేశీయత మన ఆత్మ గౌరవం
- జీఎస్టీ 2.0 పేద, మధ్య తరగతికి ఆర్థిక భరోసా
- మెప్మా పీడీ విజయలక్ష్మి
- ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గంలో అవగాహన సదస్సు



గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్): దేశీయ ఉత్పత్తుల వినియోగం.. మన ఆత్మ గౌరవమని మెప్మా పీడీ విజయలక్ష్మి అన్నారు. ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో సోమవారం గుంటూరు తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో మెప్మా జీఎస్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా పీడీ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులు వినియోగించాలని, ఇది దేశీయ ఆర్థిక వ్యవస్థకు అండగా నిలుస్తుందని చెప్పారు. దేశీయ ఉత్పత్తులను ప్రదర్శించి, వీటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలు పేద, మధ్య తరగతి ప్రజలకు వరమని పేర్కొన్నారు. ప్రతి నెలా ఇంటి బడ్జెట్ ను ఆదా చేస్తాయని, చిన్న వస్తువుల నుంచి పెద్ద కొనుగోళ్ల వరకు జీఎస్టీ తగ్గింపుతో లాభం చేకూరుతుందని వివరించారు. ఈ నెల 18వ తేదీ వరకు జీఎస్టీపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామని, ఇప్పటికే ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని చెప్పారు. జీఎస్టీ భారతదేశం మొత్తానికి ఒకే పన్ను విధానాన్ని, ఒకే పన్ను రేట్లను తీసురూచ్చిందని తెలిపారు. దీంతో దేశమంతా ఒకే ఆర్థిక మార్కెట్‌గా మారిందని, తాజాగా సంస్కరించిన జీఎస్టీ విధానంతో దేశమంతా లబ్ధి పొందుతోందని చెప్పారు. ప్రతి ఒక్కరూ తాము కొనుగోలు చేసే వస్తువులపై సవరించిన జీఎస్టీ అమలవుతుందో లేదో సరి చూసుకోవాలని సూచించారు.

## జీఎస్టీ తగ్గింపు పై విస్తృత స్థాయిలో అవగాహన

- జిల్లా రెవెన్యూ అధికారి వెల్లడి
- కార్మిక శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమ నిర్వహణ



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)**

జిల్లాలో ప్రజలకు జీఎస్టీ తగ్గింపు పై అవగాహన కల్పించడానికి విస్తృత స్థాయిలో సూపర్ జిఎస్టి,సూపర్ సేవింగ్స్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి తెలిపారు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కార్మిక శాఖ ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టి,సూపర్ సేవింగ్స్ లో భాగంగా నిర్వహించిన బైక్ ర్యాలీని జిల్లా రెవిన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 8,000 వస్తువులపై ఉన్న జిఎస్టి శాతం స్లాబులను 18 నుంచి 12 శాతం కు, ఐదు శాతం కు తగ్గించిందన్నారు. తగ్గిన పన్నుల శాతంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 19 వరకు నెలరోజులు వాణిజ్య శాఖతోపాటు, మునిసిపల్, వ్యవసాయ, చేనేత జౌళి, పరిశ్రమలు, పంచాయతీ, డిఆర్డిఏ, మెప్మా, కార్మిక శాఖలు ద్వారా సదస్సులు, ట్రేడ్ షోలు, ర్యాలీలు తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్మిక శాఖ బైక్ ర్యాలీ ద్వారా వస్తువులపై జిఎస్టి తగ్గింపు గురించి అవగాహన కల్పిస్తున్నందుకు అభినందిస్తున్నా మన్నారు. కార్మిక శాఖ సంయుక్త కమిషనర్ ఆషారాణి మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు పై ప్రజలకు అవగాహన కోసం నిర్వహిస్తున్న బైక్ ర్యాలీ కలెక్టరేట్ నుంచి ఎందుకు కళాశాల సెంటర్, జిన్నా టవర్, బస్టాండ్, మంగళగిరి రోడ్డు మీదుగా ఆటోనగర్ వరకు కొనసాగుతుందన్నారు.

కార్యక్రమంలో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కృష్ణవేణి, వివిధ రంగాలకు చెందిన వ్యాపార సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈనెల 18 వరకు 32 రైలు సర్వీసుల నిలిపివేత

- డోర్నకల్‌ంపాపటపల్లి మధ్య జరుగుతున్న మూడో లైన్ పనులు
- రద్దయిన రైళ్ల జాబితాలో పలు రైళ్లు
- స్వర్ణజయంతి, ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ గంటన్నర ఆలస్యం



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)**

డోర్నకల్ పాపటపల్లి మధ్య మూడో లైన్ రైల్వే పనులు జరుగుతున్నందున దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఈ మార్గంలో పలు రైళ్లను రద్దు చేశారు. కొన్ని రైళ్లు నేటినుంచి ఆలస్యంగా నడుస్తాయి. స్వర్ణ జయంతి, ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ గంటన్నర ఆలస్యంగా నడుస్తాయని దక్షిణ మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు.

వందేభారత్, కృష్ణా ఎక్స్‌ప్రెస్

కాజీపేట–గుంటూరు మధ్య గోల్కొండ ఎక్స్ప్రెస్ రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు.

శబరి ఎక్స్‌ప్రెస్‌లో ఫస్ట్ ఏసీ కోచ్‌కు బదులుగా సెకండ్ ఏసీ ఏర్పాటు చేశారు.

డోర్నకల్–పాపటపల్లి మార్గంలో మూడో రైల్వే లైన్ మరమ్మతు పనుల కారణంగా పలు రైళ్ల రాకపోకలపై ప్రభావం పడనుంది. ఈ నేపథ్యంలో వారం రోజుల పాటు ఏకంగా 32 రైళ్లను రద్దు చేస్తున్నట్లు, మరికొన్నింటిని పాక్షికంగా రద్దు చేయడంతో పాటు రీషెడ్యూల్ చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ మార్పులు నేటి నుంచి 18వ తేదీ వరకు అమల్లో ఉంటాయని స్పష్టం చేశారు.

రద్దయిన రైళ్ల జాబితాలో పలు కీలక సర్వీసులు ఉన్నాయి. విశాఖపట్నం–న్యూఢిల్లీ ఏపీ ఎక్స్‌ప్రెస్, స్వర్ణజయంతి ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్–గుంటూరు ఇంటర్‌సిటీ, పూరి–ఓకా ద్వారకా ఎక్స్‌ప్రెస్‌తో పాటు డోర్నకల్–కాజీపేట, విజయవాడ–డోర్నకల్ మధ్య నడిచే మెమో ప్యాసింజర్ రైళ్లు కూడా ఉన్నాయి.

రైళ్ల రద్దుతో పాటు కొన్ని ప్రధాన రైళ్లను అధికారులు రీషెడ్యూల్ చేశారు. ఆదిలాబాద్–తిరుపతి కృష్ణా ఎక్స్‌ప్రెస్ అక్టోబర్ 13, 16, 17 తేదీల్లో గంటన్నర ఆలస్యంగా బయలుదేరనుంది. అదేవిధంగా, విశాఖపట్నం–సికింద్రాబాద్ మధ్య నడిచే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ సర్వీసులు 15, 16, 18 తేదీల్లో గంటన్నర ఆలస్యంగా ప్రయాణిస్తాయని తెలిపారు. సికింద్రాబాద్–గుంటూరు గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 14 నుంచి 18 వరకు కాజీపేట–గుంటూరు మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ఈ రైలు కేవలం సికింద్రాబాద్–కాజీపేట మధ్య మాత్రమే నడుస్తుందని అధికారులు స్పష్టం చేశారు.

శబరి ఎక్స్‌ప్రెస్‌లో కోచ్ మార్పు

సికింద్రాబాద్ నుంచి త్రివేండ్రం వెళ్లే శబరి ఎక్స్‌ప్రెస్ (20629)లో కోచ్ మార్పు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. నేడు బయలుదేరనున్న ఈ రైలులోని ఫస్ట్ ఏసీ కోచ్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో, దాని స్థానంలో అదనంగా ఒక

## జీఎస్టీ 2.0తో పేద,మధ్య తరగతి ప్రజలకు భారీ ఊరట - ఎమ్మెల్యే గళ్ళా మాధవి




- ఎన్టీఆర్ స్టేడియంలో "సూపర్ జీఎస్టీ ... సూపర్ సేవింగ్స్" కార్యక్రమంను ప్రారంభించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎన్టీఆర్ స్టేడియంలో "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" పేరిట ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్స్‌ను సందర్శించి, అక్కడ ప్రదర్శించిన వస్తువుల ధరల తగ్గింపును పరిశీలించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న జీఎస్టీ 2.0 పన్ను సంస్కరణలు సామాన్య ప్రజల జీవన స్థాయిని మెరుగుపరచే దిశగా తీసుకున్న కీలక నిర్ణయాలు. పన్ను రేట్ల తగ్గింపుతో నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా తగ్గి, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద ఉపశమనం లభిస్తోందన్నారు. "ఇప్పటి వరకు జీఎస్టీ నాలుగు స్లాబ్‌లలో (5%, 12%, 18%, 28%) ఉండేది. తాజాగా కేంద్ర ప్రభుత్వం దీన్నిరెండు స్లాబ్‌లకు పరిమితం చేసింది. ప్రజలకు నేరుగా లాభం చేకూరేలా 99% వస్తువులను 5% స్లాబ్‌లోకి చేర్చారు. అదనంగా, హెల్త్ ఇన్సూరెన్స్‌పై పన్నును పూర్తిగా తొలగించడం ద్వారా సామాన్యులకు వైద్య ఖర్చులు తగ్గాయి. ఇది నిజమైన ప్రజానుకూల నిర్ణయం" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. ప్రజలు పాత ధరలు కాకుండా కొత్త జీఎస్టీ తగ్గింపు రేట్ల ప్రకారం వస్తువులను కొనుగోలు చేస్తున్నారో లేదో పరిశీలించుకోవాలి. అవగాహన కలిగిన వినియోగదారుడే బలమైన ఆర్థిక వ్యవస్థకు మూలాధారం" అని గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, ప్రతి కుటుంబం ఆర్థికంగా లాభపడేలా అందరం కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు.

## నఖిలీమధ్యాన్ని ఆదాయవనరుగా మార్చుకుంటున్న కూటమి నాయకులు :మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని



తెనాలి(జర్నలిస్ట్ ఫైల్)రాష్ట్రవ్యాప్తంగా కూటమి నాయకులు నకిలీ మద్యం ఆదాయ వనరుగా మలుచుకుని ప్రజలు జీవితాలతో ఆడుకుంటున్నారని తక్షణమే నకిలీ మద్యాన్ని అరికట్టి, బెల్ట్ షాపులు ఎత్తివేయాలని, మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ సిపి తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని 176 నియోజకవర్గాల్లో నకిలీ మద్యాన్ని అరికట్టాలి బెల్ట్ షాపులు ఎత్తివేయాలి అంటూ, చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా తెనాలిలో మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆధ్వర్యంలో సోమవారం, స్థానిక శివాజీ చౌక్ సెంటర్ నుండి ఎక్సైజ్ శాఖ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి తమ ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ఎక్సైజ్ శాఖ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ కూటమి నాయకులు అక్రమ మద్యాన్ని ఆదాయ వనరుగా మార్చుకున్నారని ఆరోపించారు. బెల్టు షాపుల ద్వారా ఇంటింటికి మద్యం సప్లై చేస్తున్నారని ఉదయం ఏడు గంటలకే తెనాలి నియోజకవర్గంలో వైన్ షాపులు తెరుచుకుంటున్నాయని ఆరోపించారు. ప్రధానంగా తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు, మంత్రి నాదెండ్ల మనోహర్, 15 నెలల కాలంలో పట్టణంలో చేసిన అభివృద్ధి ఏమిటో చూపాలంటూ ప్రశ్నించారు. వైన్ షాపులు వారి వద్ద నుండి నెలకి 70000 వసూలు చేస్తున్నారని ఇది నిజం కాదా అంటూ ప్రశ్నించారు. మామూళ్ళు వసూలు చేసే షాపులలో, కల్తీ మద్యం కాక, క్వాలిటీ మద్యం అమ్ముతారా అని ప్రశ్నించారు.

పట్టణంలో 15 నెలల కాలంలో ఎన్ని రోడ్లు వేశారో చెప్పాలన్నారు. రోడ్లు వేయడానికి కాంట్రాక్టర్లు కూడా రాని పరిస్థితి కూటమిపాలనలో చూస్తున్నామని ఆరోపించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పార్టీ నాయకులు పట్టణ పార్టీ అధ్యక్షుడు దేశ శ్రీనివాసరావు, తాడి బోయిన రమేష్, దుబాయ్ బాబు, కొర్ర సుజాత, మున్సిపల్ వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, కటారి హరీష్ పార్టీలోని వివిధ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రిటౌన్ సి ఐ గా బాధ్యతలుచేపట్టిన ఎస్. సాంబశివరావు



తెనాలి (జర్నలిస్ట్ ఫైల్) తెనాలి పట్టణ త్రీటౌన్ సిఐ గా ఎస్ సాంబశివరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు సిఐ గా పని చేసిన ఎస్ రమేష్ బాబు విఆర్ కు, వెళ్ళగా, నూతన సీఐ గా బాధ్యతలు చేపట్టిన సాంబశివరావు మీడియాతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ కోసం తమ సేవలు అందిస్తామన్నారు. త్రీ టౌన్ పరిధిలో గంజాయి సేవించి, అల్లరిగా వ్యవహరించే వారి పట్ల ఖఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. ఈసందర్బంగా, స్టేషన్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక
చందాదారులుగా చేరాలని
అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

- కాజాల రైతు సేవ కేంద్ర పరిశీలన



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)**

ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పరిశీలించారు. సోమవారం మంగళగిరి మండలం కాజా గ్రామంలో రైతు సేవా కేంద్రంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలసి పరిశీలించారు. ధాన్యం కొనుగోలు దశలు, సిబ్బంది చేపట్టాల్సిన అంశాలు, పరికరాల పనితీరు, రైతులకు చేసే సూచనలు, బస్తాలు ఏర్పాటు, రవాణా ఛార్జీల చెల్లింపు తదితర %స్త్రజ% అంశాలను అడిగి తెలుసుకున్నారు. వాటిపై సిబ్బందికి గల అవగాహనను పరిశీలించారు. సమీపంలో ఉన్న వేయింగ్ బ్రిడ్జిని స్వయంగా తనిఖీ చేసి లెక్కింపు విధానాన్ని పరిశీలించారు.

అన్నదాతకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు ఉండాలని పౌర సరఫరాల సంస్థ, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఏ రైతు వద్ద ఎంత ధాన్యము వస్తుందో ముందే పరిశీలించి, దానికి కావలసిన గోనె సంచులు ముందే ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో గ్రామ వ్యవసాయ అధికారులు, నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు నియమించిన సాంకేతిక సిబ్బంది, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, హెల్పర్లు ధాన్యం విక్రయించడానికి వచ్చే రైతులకు ఇబ్బందులు సృష్టించరాదని

స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వి.ఏ.ఏ. లు జాగ్రత్త వహించాలని, రైతులకు ఎంతో ఓర్పుగా సమాధానం చెప్పాలని వారిని ఆదేశించారు. ఈ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ప్రతి మండలంలో మండలస్థాయి అధికారులు పర్యవేక్షణ చేయాలని, దానికి తగిన ఏర్పాట్లు చేయాలనీ సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. రైతులు వారి ధాన్యాన్ని దళారుల ద్వారా అమ్మి మోసపోకుండా తగిన ఏర్పాట్లు జిల్లా వ్యాప్తంగా చేయాలని, అలా కాని పక్షంలో ఆయా సిబ్బంది మీద కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ప్రతి అధికారి భాద్యత వహించాలని, ఏ ఒక్క రైతుకూడా ఎటువంటి ఇబ్బంది పడకూడదని తెలిపారు. ధాన్యం కొనుగోలులో వేర్వేరు స్థాయిలో భాగస్వాములు కానున్న వ్యవసాయ, రెవెన్యూ, రోడ్డు రవాణా, లీగల్ మెట్రాలజీ, వివిధ శాఖల వారందరూ పరస్పర సహకారంతో వ్యవహరించి ఈ ప్రక్రియను విజయవంతం చేయవలసిందిగా సూచించారు.

పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ కె. తులసి మాట్లాడుతూ ధాన్యం సేకరణలో చేపట్టే అంశాలను క్షుణ్ణంగా వివరించారు. ఖరీఫ్ 2025 – 26 సంవత్సరంలో గ్రేడ్ –ఏ రకానికి క్వింటాలుకు రూ. 2,389/–, సాధారణ రకానికి క్వింటాలుకు రూ. 2,369/– ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందన్నారు. జిల్లాలో మొత్తం 177 రైతు సేవ కేంద్రాలను 45 క్లస్టర్ పాయింట్లుగా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన గోనె సంచులు, కల్లాల వద్ద ధాన్యం వాహనాల్లోకి ఎక్కించటానికి అయ్యే హమాలి ఖర్చు, మిల్ పాయింటుకు చేర్చడానికి రవాణా ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని, ఒకవేళ రైతులు సొంతంగా ఈ ఖర్చులు పెడితే ధాన్యం ఖరీదుతో పాటు వారి అకౌంట్లో 21 రోజులలోపు జమ చేయడం జరుగుతుందన్నారు. ధాన్యం రవాణాకు జి.పి.ఎస్ అమర్చిన వాహనాలలో మాత్రమే చేయటం ద్వారా మిల్లు పాయింట్ కు చేరే వరకు పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యము, రైతు సేవకేంద్రం నుండి మిల్ పాయింట్ కు చేరిన తదువాత, అక్కడ మిల్లు యజమానులు రైతు సేవకేంద్రంలో సాంకేతిక సిబ్బందితో ధృవీకరించిన నాణ్యత ప్రమాణాల పరంగా అభ్యంతరాలను లేవనెత్తకుండా ఒకే విధమైన పరికరాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఇందుకు కస్టోడియన్ అధికారిని నియమించడం జరుగుతుందని అన్నారు. క్లస్టర్ చేసిన ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద గుంటూరు జిల్లా కో–ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చే నియమించిన సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఎదురైన, కంట్రోల్ రూమ్ నంబర్ 9491392717 ను సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి, తహసిల్దార్, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులకు పదోన్నతులపై చర్చ




○ క్యాబినెట్ కమిటీ ఏర్పాటు

○ జీవో జారీ చేసిన ప్రభుత్వం

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వాలనే డిమాండ్‌పై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది.

ఉద్యోగులకు పదోన్నతుల కల్పనపై అధ్యయనం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు కసరత్తులు ప్రారంభించింది. ఇందుకోసం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. జీవో సైతం జారీ చేసింది.

ఇక ఈ కమిటీలో పది మంది మంత్రులు పని చేయనున్నారు. జీవోఎంలో సభ్యుడిగా పవన్ కల్యాణ్‌కూ ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగుల పదోన్నతులపై ఈ కమిటీ శరవేగంగా అధ్యయనం చేయనుంది. త్వరలోనే కార్యచరణను మొదలుపెట్టనుంది. ఈ కమిటీ ఇచ్చే నివేదికపైనే గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు పదోన్నతులు దక్కనున్నాయి.

## మంగళగిరి చిన్నారుల మెరిసే ప్రతిభ




○ రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపిక

**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్) :** గుంటూరు జిల్లా రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ నిర్వహించిన 20వ గుంటూరు జిల్లా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్–2025లో మంగళగిరి చిన్నారులు అద్భుత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంగళగిరిలో మానవ వికాస మండలి ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించారు.

కోసూరి వెంకట సాంబశివరావు (నాని), శ్రావణి దంపతుల పిల్లలు కోసూరి పరిణిక శతాక్షి, కోసూరి చేతన్ ఈ పోటీల్లో మెరవడంతో కుటుంబానికి, మంగళగిరికి గౌరవాన్ని తీసుకువచ్చారు. పరిణిక శతాక్షి ఒక స్వర్ణ, ఒక రజత పతకం, చేతన్ రెండు స్వర్ణ పతకాలు సాధించారు.

**జాతీయ స్థాయిలోనూ మెరవాలని ఆకాంక్ష**

మానవ వికాస మండలి అధ్యక్షులు రేఖా కృష్ణార్జునరావు మాట్లాడుతూ "చిన్నారులు ఇప్పటితో ఆగిపోకుండా జాతీయ స్థాయిలోనూ విజయం సాధించాలని మనస్పూరా కోరుకుంటున్నాం" అన్నారు. పిల్లలను ప్రోత్సహించిన తల్లిదండ్రుల కృషిని ప్రశంసించారు.

**పట్టుదలతో సాధించిన విజయాలు**

మంగళగిరి బుద్ధ విహార ట్రస్ట్ కార్యదర్శి పామర్తి రవి, నిర్మల ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రేఖా నరేష్ బాబు మాట్లాడుతూ, "క్రమశిక్షణ, పట్టుదలతో సాధించిన ఈ విజయాలు మరింత ఉన్నత స్థానాలకు నడిపిస్తాయి" అన్నారు. నవంబర్ మొదటి వారంలో కాకినాడలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

**అభినందనల వర్షం**

కార్యక్రమంలో పెదకాకాని దేవాదాయశాఖ ట్రిబ్యునల్ సూపరింటెండెంట్ తలగాని జ్యోతి, మానవతా వేదిక కన్వీనర్ గోలిమధు, దాసరి శ్రీనివాసరావు, వాకాముత్యాలు తదితరులు పాల్గొని చిన్నారులను అభినందించారు.

**జ్ఞాపక చిహ్నాల ప్రదానం - కేక్ కటింగ్**

విజేతలకు రేఖా కృష్ణార్జునరావు, గోలిమధు ప్రశంసా జ్ఞాపకాలను అందజేశారు. అనంతరం విజేత చిన్నారులు కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.

## మంత్రివర్గ ఉపసంఘ ఏర్పాటుపై గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక హర్షం

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల పదోన్నతుల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం 10 మంది మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘం ను ఏర్పాటు చేయడం పట్ల గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక హర్షం వ్యక్తం చేసింది.

ఐక్యవేదిక రాష్ట్ర ఛైర్మన్ ఎం.డి. జాని పాషా, రాష్ట్ర సెక్రటరీ జనరల్ విప్పర్తి నిఖిల్ కృష్ణ, రాష్ట్ర కన్వీనర్ షేక్ అబ్దుల్ రజాక్ సంయుక్తంగా ప్రకటన విడుదల చేస్తూ, చీఫ్ సెక్రటరీ ద్వారా జి.ఒ.ఆర్.టి. నెం:1859 విడుదలైందని, ఇది ఉద్యోగుల న్యాయపోరాటానికి గొప్ప విజయమని తెలిపారు.

**పదోన్నతులను ఇతర శాఖలతో విలీనం చేయాలన్న మా డిమాండ్ ఫలించింది**

గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల పదోన్నతులను ఇతర ప్రభుత్వ శాఖల పదోన్నతులతో విలీనం చేయాలని ఐక్యవేదిక తరపున నిరంతరం కృషి చేశామని, ప్రభుత్వం ఆ దిశగా ముందడుగు వేసిందని జాని పాషా వెల్లడించారు.

**లక్షా ఇరవై వేల ఉద్యోగుల ఆకాంక్ష**

మంత్రివర్గ ఉపసంఘం త్వరితగతిన చర్యలు తీసుకుని, నిర్ధిష్ట గడువులోపే గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి, అన్ని శాఖల్లో సమానత్వం నెలకొనేలా చర్యలు తీసుకోవాలని ఐక్యవేదిక డిమాండ్ చేసింది. అదేవిధంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను కూడా పరిష్కరించాలని కోరింది.

**ఉద్యోగులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగుతుంది**

మంత్రివర్గ ఉపసంఘ నిర్ణయం మొదటి అడుగే తప్ప అంతిమ పరిష్కారం కాదని, ప్రభుత్వం నిబద్ధతతో ముందుకు సాగితే లక్షలాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని ఐక్యవేదిక నాయకులు స్పష్టం చేశారు.

## శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం



**శ్రీశైలం, (జర్నలిస్ట్ ఫైల్) :** శ్రీశైలం దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీ.ఓ. ఆర్.టి. నెం.1237 ద్వారా ఈ మండలిని నియమించగా, దేవదాయశాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం చంద్రవతి కల్యాణమండపంలో జరిగింది.

కార్యక్రమానికి రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆదోని ఎమ్మెల్యే డా. వి. పార్థసారధి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్, సహాయ కార్యనిర్వహణాధికారి ఇ. చంద్రశేఖరరెడ్డి నూతన మండలి సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించారు.

మొదటగా అధ్యక్షులు పి. రమేష్‌నాయుడు ప్రమాణం చేయగా, అనంతరం సభ్యులు ఏ.వి. రమణ, బి. రవణమ్మ, జి. లక్ష్మీశ్వరి, కె. కాంతివర్ధిని, ఎస్. పిచ్చయ్య, జె. రేఖాగౌడ్, ఎ. అనిల్‌కుమార్, డి. వెంకటేశ్వర్లు, బి. వెంకటసుబ్బారావు, సి. హెచ్. కాశీనాథ్, యం. మురళీధర్, యు. సుబ్బలక్ష్మీ, పి.యు. శివమ్మ, జి. శ్రీదేవి వరుసగా ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రత్యేక ఆహ్వానితులుగా నియమితులైన పలువురు కూడా కార్యక్రమానికి విచ్చేశారు. అనంతరం వేదాశీర్వచనం నిర్వహించగా, శ్రీస్వామి అమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలు, జ్ఞాపికలను సభ్యులకు అందజేశారు.

ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి, దేవస్థాన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నిర్మల ఫార్మసీ రోటరాక్ట్ క్లబ్ ఇన్‌స్టాలేషన్, చార్టర్ ప్రెజెంటేషన్




**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్) :** రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ రోటరాక్ట్ క్లబ్ ఇన్‌స్టాలేషన్, చార్టర్ ప్రెజెంటేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ రోటేరియన్ డా. ఎస్.వి. రామ్ ప్రసాద్ ప్రధాన అతిథిగా పాల్గొని కొత్తగా ఎన్నికైన సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు.

డిస్ట్రిక్ట్ చైర్ (క్లబ్ అడ్మినిస్ట్రేషన్) పీడీజీ అన్నే రత్న ప్రభాకర్ విశిష్ట అతిథిగా, డిస్ట్రిక్ట్ రోటరాక్ట్ అడ్వైజరీ కమిటీ రీజినల్ చైర్ రోటేరియన్ జంగాల వెంకటేష్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జొన్నాదుల కేదారేశ్వరి లక్ష్మి అధ్యక్షురాలిగా, బండి సంజన కార్యదర్శిగా, చల్లా కార్తికేయ శ్రీరామ్ ట్రెజరర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

కార్యక్రమానికి రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షులు రోటేరియన్ ప్రగడ రాజశేఖర్ అధ్యక్షత వహించారు. సెక్రటరీ రోటేరియన్ పారేపల్లి నిరంజన్ గుప్తా, చైర్మన్ (రోట్రాక్ట్ క్లబ్‌లు) రోటేరియన్ జవ్వాది కిరణ్ చంద్ పాల్గొన్నారు.

నిర్మల ఫార్మసీ కళాశాల తరఫున సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి. నిర్మల జ్యోతి, ప్రిన్సిపల్ డా. బి. పాముల రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. నరేష్ బాబు రేఖా, ఎం.ఫార్మసీ కోర్స్ కోఆర్డినేటర్ డా. లక్ష్మయ్య పాల్గొన్నారు.

డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. ఎస్.వి. రామ్ ప్రసాద్ మాట్లాడుతూ, రోటరాక్ట్ యువతకు సేవా దృక్పథం కలిగించే శక్తివంతమైన వేదికగా నిలుస్తుందని, విద్యార్థులు రోటరీ స్ఫూర్తితో సమాజానికి సేవ చేయాలని సూచించారు. ఈ క్లబ్ కార్యకలాపాలు నాయకత్వం, సామాజిక చైతన్యం పెంపొందిస్తాయని తెలిపారు.

రెవరెండ్ సిస్టర్ జి. నిర్మల జ్యోతి మాట్లాడుతూ, విద్యార్థులు రోటరాక్ట్ ద్వారా సేవా విలువలను ఆచరించడం గర్వకారణమని, ఈ క్లబ్ వ్యక్తిత్వ వికాసం, బాధ్యతాభావం పెంపొందించడంలో కీలకమని పేర్కొన్నారు.

అధ్యక్షురాలు జొన్నాదుల కేదారేశ్వరి లక్ష్మి మాట్లాడుతూ, రోటరాక్ట్ ద్వారా సమాజ సేవ, విద్యార్థుల నాయకత్వ నైపుణ్య అభివృద్ధి, రోటరీ విలువల అమలులో కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

కార్యక్రమ ఏర్పాట్లలో బీఫార్మసీ, ఫార్మా–డి విద్యార్థులు ఎం. రవి, కె. భరత్, పి. నివేదిత స్ఫూర్తి, శ్రావణి సంధ్య, ఏ. ప్రతిమ, జె. రిషిత, యశ్వంత్, సిహెచ్. నాగేశ్వరరావు, నాని బాబు చురుకగా పనిచేశారు. వీరి వేదిక అలంకరణ, ఆతిథ్య ఏర్పాట్లు, సాంకేతిక నిర్వహణ, ప్రదర్శన సమన్వయంతో ఈ వేడుక విజయవంతమైంది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కళాశాల సామాజిక కార్యకలాపాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఎన్ఎస్ఎస్ యూనిట్ చేపట్టిన పర్యావరణ అవగాహన, ఆరోగ్య శిబిరాలు, సేవా ప్రాజెక్టుల వివరాలు ఆకర్షణీయంగా ప్రదర్శించగా, సందర్శించిన అతిథులు కళాశాల సామాజిక బాధ్యత, విద్యార్థుల సృజనాత్మకతకు ప్రశంసలు తెలిపారు.

ఈ కార్యక్రమం ఆత్మకూరు లోని నిర్మల ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో సాయంత్రం 2.30 గంటలకు జరగగా, రోటరీ, రోటరాక్ట్ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విజ్ఞాన్ ఫార్మసీ - అమెరికా టెంపుల్ యూనివర్సిటీల మధ్య అవగాహన ఒప్పందం




**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల అమెరికా, పెన్సిల్వేనియా రాష్ట్రం, ఫిలడెల్ఫియాలోని టెంపుల్ యూనివర్సిటీల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య సోమవారం తెలిపారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా టెంపుల్ యూనివర్సిటీతో ఫార్మ్.డీ ప్రోగ్రామ్‌కు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న భారతదేశంలోని మొట్టమొదటి సంస్థగా విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల గుర్తింపు పొందిందని పేర్కొన్నారు.

ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులు, అధ్యాపకుల పరస్పర మార్పిడి కార్యక్రమాలు, సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు, అకాడెమిక్ పథకాలు చేపట్టడంతో పాటు, సాంస్కృతిక మరియు ఇంటర్ డిసిప్లనరీ అవగాహనను పెంపొందించనున్నామని తెలిపారు. అలాగే పాఠ్య ప్రణాళికలను సంయుక్తంగా రూపకల్పన చేసి, అంతర్జాతీయ సెమినార్లు, వర్క్‌షాప్‌లు, కాన్ఫరెన్సులు నిర్వహించే యోచనలో ఉన్నామని వివరించారు.

ఈ ఒప్పందం ద్వారా రెండు దేశాల విద్యాసంస్థల మధ్య విద్యా, సాంస్కృతిక సంబంధాలు మరింత బలపడతాయని, విద్యార్థులు మరియు అధ్యాపకులు ప్రపంచస్థాయి అనుభవాలు, పరిశోధనల్లో పాల్గొనే అవకాశాలు పొందుతారని తెలిపారు.

టెంపుల్ యూనివర్సిటీ 1884లో స్థాపించబడిన 130 సంవత్సరాలకు పైబడిన చరిత్ర కలిగిన ప్రపంచ ప్రఖ్యాత ఉన్నత విద్యాసంస్థగా డాక్టర్ రత్తయ్య తెలిపారు. ఈ విశ్వవిద్యాలయంలో 30,000 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. ఇటలీ, జపాన్‌లలో కూడా దీని క్యాంపసులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అమెరికాలోని జాతీయ విశ్వవిద్యాలయాల్లో టాప్ 50 పబ్లిక్ స్కూల్స్, టాప్ 100 నేషనల్ యూనివర్సిటీల్లో స్థానం సంపాదించిందని, 17 కాలేజీలు, 640కి పైగా అకాడెమిక్ ప్రోగ్రామ్‌లు కలిగి ఉండి, ఆర్1 రీసెర్చ్ క్యాటగరీలో ఉందని తెలిపారు. ఈ అవగాహన ఒప్పందాన్ని సాధ్యమయ్యేలా చేసినందుకు ఫార్మ్.డీ ప్రోగ్రాం డీన్ డాక్టర్ సతీష్ ఎస్. గొట్టిపాటిని విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణ దేవరాయులు, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## విద్యార్థినుల సంక్షేమమే మా ప్రాధాన్యం - ఎమ్మెల్యే గళ్లా మాధవి

○ పట్టాభిపురం ఎస్సీ మహిళా హాస్టల్‌లో దుప్పట్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గళ్లా మాధవి



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని పట్టాభిపురంలో ఉన్న ఎస్సీ మహిళా విద్యార్థినుల హాస్టల్‌లో సోమవారం ఎమ్మెల్యే గళ్లా మాధవి చేతుల మీదుగా విద్యార్థినులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హాస్టల్‌లో దాదాపు 60 నుంచి 70 మంది విద్యార్థినులు వివిధ కళాశాలలు, పాఠశాలల్లో చదువుకుంటూ బస్సుల ద్వారా రాకపోకలు చేస్తూ క్రమశిక్షణగా ఉంటున్నారని ప్రశంసించారు. హాస్టల్‌లో పౌష్టికాహారం, శుభ్రమైన నీరు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంలో అధికారులు చక్కగా పని చేస్తున్నారని తెలిపారు.

ఈ వసతి గృహములో కొందరు విద్యార్థినులు వి.ఐ.టి వంటి ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో సీట్లు సాధించడం గర్వకారణమని ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. హాస్టల్‌లో అవసరమైన మౌలిక వసతులు మెరుగుపర్చేందుకు దాతలు ముందుకు రావడం ఆనందదాయకమని పేర్కొన్నారు. టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు సుమారు రూ. 30,000 వ్యయంతో లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేసినందుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, టీడీపీ డివిజన్ అధ్యక్షులు పాకలపాటి శ్రీకాంత్, జెట్టి బాబు లాంటి సేవా దృక్పథం కలిగిన నాయకులు హాస్టల్ అభివృద్ధికి చేయూతనిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థినులు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. హాస్టల్‌ను పర్యవేక్షిస్తున్న అధికారులు, కమిటీ సభ్యులు శుభ్రతను చక్కగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు.

హాస్టల్ ప్రస్తుత భవనం కొంత ఇరుకుగా ఉండడం వల్ల విద్యార్థినుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని కొత్త భవనం నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే విద్యార్థినుల భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు అవసరమని గుర్తించి అధికారులకు లేఖ రాసినట్లు వెల్లడించారు. "పిల్లల క్షేమమే మా క్షేమం. వారి అభ్యున్నతికి కావలసిన ప్రతి సహకారం అందిస్తాం" అని ఎమ్మెల్యే గళ్లా మాధవి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, హాస్టల్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## కరూర్‌లో తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు



○ సుప్రీంకోర్టు ఆదేశం

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ ) కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీ తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ఘటన పై సీబీఐ దర్యాప్తునకు సుప్రీంకోర్టు ఆదేశించింది. సీబీఐ దర్యాప్తునకు మద్రాసు హైకోర్టు నిరాకరించడంతో పిటిషనర్లు సుప్రీంను ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. దర్యాప్తుపై పర్యవేక్షణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటుచేసినట్లు తెలిపింది.

కరూర్ తొక్కిసలాట నేపథ్యంలో పౌరుల ప్రాథమిక హక్కులపై జస్టిస్ జె.కె.మహేశ్వరి, ఎన్.వి.అంజరియాలతో కూడిన ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటన దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొంది. దీనిపై అన్ని పార్టీలు వ్యక్తంచేస్తున్న అనుమానాలు తొలగాలంటే సమగ్ర దర్యాప్తు అవసరమని.. అందువల్లే ఈ కేసును సీబీఐకి బదిలీ చేస్తున్నట్లు వెల్లడించింది. ప్రతినెలా కేసు పురోగతిని కోర్టుకు ఈసమర్పించాలని సీబీఐని ఆదేశించింది.

టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీలో 41 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. కరూర్ తొక్కిసలాట ఘటన పై సిట్ దర్యాప్తునకు మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును విజయ్ ఇప్పటికే అత్యున్నత న్యాయస్థానంలో సవాల్ చేశారు. సీనియర్ ఐపీఎస్ అధికారి అస్రాగార్గ్ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటైంది. పోలీసుల దర్యాప్తు, అధికారుల పాత్రపై తాము ఇదివరకే ప్రశ్నలు లేవనెత్తినప్పటికీ.. రాష్ట్ర పోలీసు అధికారులతోనే మద్రాస్ హైకోర్టు సిట్‌ను ఏర్పాటుచేసిందని టీవీకే తన పిటిషన్‌లో పేర్కొంది.

తమ పార్టీపై సిట్ పక్షపాతంతో వ్యవహరిస్తోందని ఆరోపించారు. టీవీకే అధ్యక్షుడు విజయ్ కు నాయకత్వ లక్షణాల్లేవని, ఘటన జరిగిన వెంటనే ఆ పార్టీ నేతలంతా పారిపోయారని వ్యాఖ్యానించిన మద్రాసు హైకోర్టు... కరూర్ ఘటనపై ఆ పార్టీ తీరును తీవ్రంగా ఖండించిన సంగతి తెలిసిందే. ఈవిషయాన్ని టీవీకే పార్టీ తన పిటిషన్‌లో ప్రస్తావించింది. ఆ వ్యాఖ్యలు ఇప్పటికే దర్యాప్తును ప్రభావితం చేశాయని పేర్కొంది.

## సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా గా కె.ఎస్. విశ్వనాథన్



**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్ర ప్రదేశ్ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా కె.ఎస్. విశ్వనాథన్ సోమవారం ఉదయం 8.45 నిమిషాలకు ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ లో గల సమాచార పౌర సంబంధాల శాఖ రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సమాచార శాఖ సంచాలకులుగా ఉన్న హిమాన్ను శుక్లా శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా నెల్లూరు కలెక్టర్ గా ప్రభుత్వం బదిలీ చేసిన అనంతరం ప్రఖర్ జైన్ కు సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు. విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ గా ఉన్న కె.ఎస్. విశ్వనాథన్ ను సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు గా నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. గతం లో ఆయన అనంతపురం అసిస్టెంట్ కలెక్టర్ గా, నరసాపురం సబ్ కలెక్టర్ గా, ప్రకాశం, విశాఖపట్టణం జిల్లాల జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథన్ కు సమాచార శాఖ ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శాఖ కార్యకలాపాలు, నిర్వర్తిస్తున్న విధులపై అధికారులతో నూతన సంచాలకులు సమీక్షించారు.

## ఆర్కె రోజ వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చిన కిరాక్




**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్)** నకిలీ మద్యం తయారీ కేసులో మూలాలు బయటకు తీయాలని, సిట్ సంస్థను రంగంలోకి దింపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్ల, ఆర్కే రోజా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని, జబర్దస్త్ ఫేమ్ కిరాక్ ఆర్ పి వారిదైన శైలిలో తిప్పికొట్టారు.

స్థానిక గంగానమ్మపేటలోని ఆవాస గ్రాండ్ ఫంక్షన్ హాల్ నందు సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి ప్రభుత్వ సానుభూతిపరుడు, జబర్దస్త్ ఫేమ్, కిరాక్ ఆర్ పి,వైసిపి పాలనలొ అక్రమ మద్యం తీరుతెన్నులను వివరించారు. 2019 24 మధ్య వైసీపీ ప్రభుత్వంలో,ఒరిజనల్ బ్రాండ్ ల, స్థానంలొ కొత్త పేర్లతొ, చెత్త మద్యాన్ని అమ్మి, మూడులక్షల మందిని చంపేసారని, ముప్పై లక్షల మంది అనేక వ్యాధులతొ ఇబ్బంది పడ్డారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విధానం ఇందుకు భిన్నమని, చేబ్రోలు కిరణ్ ఉదంతమే ఇందుకు నిదర్శనం అన్నారు. నాడు జగన్ పాలనలొ ఏరులై పారిన నకిలీ మద్యం కారణంగా, లక్షల మంది అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. తెనాలి పట్టణానికి విభిన్న రంగాలలొ ఎంతో ఘన చరిత్ర ఉందని అన్నారు. ఇలాంటి చోట, పదవిపోయాక జగన్ చేసిన తెనాలి పర్యటన, చరిత్ర హీనుడి పర్యటన అని అన్నారు. మద్యం విక్రయాలలో నాణ్యత ప్రమాణాలు లక్ష్యంగా, కల్తీ మద్యానికి అవకాశం లేని విధంగా నేటి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా, వినియోగదారుడు తీసుకునే మద్యం క్వాలిటీ తెలుస్తుందన్నారు. ఆర్కే రోజా అంశాన్ని ప్రస్తావిస్తూ 20 సంవత్సరాలు రాజకీయ అనుభవం ఉన్న నాయకురాలిగా ఆమె భాష శైలి సరి లేదన్నారు. రోజాకు నోరుతిరగదు, నగరిలొ తిరగదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై ఆర్కే రోజా చేసిన వ్యాఖ్యలను అనుచిత వ్యాఖ్యలుగా కొట్టిపారేశారు. గత పాలకులు చేసిన అవినీతి మోస రాజకీయాలతొ విసిగిపోయిన ప్రజలు 151 సీట్ల సంఖ్యలొ, ఐదును తీసేసారని అన్నారు. కూటమి ప్రభుత్వం లొ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో పరిజ్ఞానంతొ పనిచేస్తున్నారని అన్నారు. రోజా వ్యాఖ్యలను వారిదైన శైలిలొ తిప్పికొట్టారు. జగన్ నవరత్నాలుగా ప్రజలకు చెప్పింది ఒకటని, ఆచరించింది వారి ప్రయోజన అంశాలన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467